


# విజయభాను





విశాఖపట్నం, ఆదివారం 25-03-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 191 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### మీది తొందరపాటు..

## ఏకపక్ష నిర్ణయం

- ఏపీకి ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తిస్థాయిలో నెరవేర్చింది
- రాజకీయ దురుద్దేశంతోనే తెదేపా తెగతెంపులు
- ఏపీకి చాలా చేశాం
- చంద్రబాబుకు 9 పేజీల లేఖ
- భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా




దిల్లీ : భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు లేఖ రాశారు. తెదేపా ఎన్డీఏ నుంచి బయటకు వస్తూ చంద్ర బాబు రాసిన లేఖకు అమిత్‌షా సమాధాన మిచ్చారు. తెదేపా ఏక పక్షంగా నిర్ణయం తీసు కున్నట్లుంది అని భావి స్తున్నా అని లేఖలో పేర్కొన్నారు. మీరు తీసు కున్న నిర్ణయం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరఫున చేపట్టిన అనేక కార్యక్రమాలను, ఏపీకి ఇచ్చిన ప్రాజెక్టుల వివరాలను 9 పేజీల లేఖలో అమిత్‌షా ప్రస్తావించారు.

అభివృద్ధి కంటే రాజకీయపరమైన అంశాల కారణంగానే తెదేపా బయటకు వెళ్లినట్లు అనిపిస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఏపీకి సంబంధించి ఏ చిన్న విషయంలోనూ వెనకడుగు వేయలేదని వివరించారు. ఏపీ అభివృద్ధికి నరేంద్ర మోదీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందించిందని తెలిపారు. గతంలో తెదేపాకు లోక్‌సభలోగానీ, రాజ్యసభలోగానీ సరైన ప్రాతినిధ్యం లేనప్పుడు భాజపానే అజెండా తయారుచేసిందని గుర్తుచేశారు. భాజపానే ఏపీ తరఫున వాదనలు వినిపించిందని చెప్పారు. ఏపీకి ఇచ్చిన హామీలను కేంద్రం పూర్తిస్థాయిలో తరువాయి 2లో

### ఆచితూచి తీసుకున్న

## నిర్ణయం మాది

- ఉత్తరాది రాష్ట్రాలకిచ్చారు.. మాకెందుకివ్వరు?
- మిత్రపక్ష ధర్మాన్ని కూడా పాటించలేదు
- అమిత్ షా లేఖలో అన్నీ అసత్యాలే
- ఏపీ అంటే అంత చిన్న చూపెందుకో?
- అభివృద్ధి మాది... ఆదాయం మీదా..?
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం చివరి బడ్జెట్‌లోనూ ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయలేదని.. మిత్ర పక్షంగా చేయాల్సిన ధర్మాన్ని కూడా పాటించలేదని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆవే దన వ్యక్తం చేశారు. భాజపా జాతీయా ధ్యక్షుడు అమిత్ షా సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన నేపథ్యంలో ఆయన శనివారం ఆ లేఖను అసెంబ్లీలో చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమిత్‌షా ప్రకటించిన 9 పేజీల లేఖలో అన్నీ అసత్యాలే ఉన్నాయని.. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు అసత్యాలు చెబుతారా అని ప్రశ్నించారు. అసత్యాలు ఎందుకు చెప్పాల్సి వచ్చిందని అడుగుతున్నానన్నారు. ఎవరిపై ఎదురుదాడి చేయాలని మీ ఉద్దేశం.. రాష్ట్రానికి ఏం మేలు చేశారన్నారు. మాకు రావాల్సిన వాటిని అడిగితే కేంద్రం భాద్యతలేకుండా తిరిగి ఎదురుదాడి చేయడం ఎంతవరకూ సబబు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కమాట కూడా మాట్లాడకుండా లెక్కలేనితనంగా వ్యవహరిస్తున్నారని.. ఉత్తరాది రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చినప్పుడు మాకు ఎందుకు ఇవ్వరు? అని ప్రశ్నించారు. ఈపీఏ ఇస్తామని చెప్పారని.. ఇప్పటివరకూ ఒక్కపైసా కూడా తరువాయి 2లో

### ఎస్‌బీఐకి

## రూ.250 కోట్ల టోకరా

**నకిలీ దస్తావేజులతో రుణాలు**

**2017 అక్టోబరులోనే 'కనిష్క్ గోల్డ్' దివాలా**



చెన్నై: ఇటీవల 14 బ్యాంకుల్లో రూ.824 కోట్ల మేర రుణాలు పొంది మోసగించిన కనిష్క్ గోల్డ్ సంస్థ వ్యవహారం మరువక ముందే మరో నగల సంస్థ వ్యవహారం బయటికొచ్చింది. చెన్నైలోని నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు టోకరా ఇచ్చింది.

చెన్నైలోని నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ రూ.250 కోట్ల రుణం తీసుకుని మోసగించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు ఎస్‌బీఐ ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినట్లు తరువాయి 2లో

## రాజకీయ మద్దతు అవసరం లేదు

### అన్నా హజారే



న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలను కానీ, గ్రూపులను కానీ తనతో చేరనీయనని అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు అన్నా హజారే తెలిపారు. కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రాల్లో లోకాయుక్త తీసుకురావాలన్న డిమాండ్‌పై శుక్రవారం నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన అన్నాహజారే శనివారం మీడియాతో మాట్లాడారు. తనతో ఈ ఉద్యమంలో చేరాలనుకునే వారు తమకు ఎలాంటి రాజకీయ పార్టీతో కానీ, గ్రూపుతో కానీ సంబంధం లేదని, ఎన్నికల్లో పోటీ చేయనని అఫిడవిట్‌పై సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. ' ఈ ఉద్యమంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చే వారు ఏ రాష్ట్రానికి చెందనవారో తెలియజేయాలి. ఏ రాజకీయ పార్టీలోనూ, గ్రూపులోనూ చేరకూడదు. ఎన్నికల్లో పోటీ చేయకూడదు. దేశ సేవకు కంకణబద్ధులై, సత్ప్రవర్తన కలిగి ఉండాలి. ఈ మేరకు అఫిడవిట్‌పై సంతకం చేయాలి. ఏ రాజకీయ పార్టీని కానీ, గ్రూపును కానీ వేదిక పైకి రానిచ్చేది లేదు' అని హజారే స్పష్టం చేశారు.

## ఎక్కడచూసినా

## లంచం.. లంచం.. అవినీతి

- టీఎస్టీ, కేఎస్టీతో ప్రజల్ని దోచుకుంటున్నారు
- వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు, ప్రతిపక్షనేత జగన్మోహన్ రెడ్డి



నర్సారావుపేట: నర్సారావుపేటలోని వ్యాపారులు, దుకాణదారులు జీఎస్టీతో బాధపడుతున్నారు. జీఎస్టీకి అదనంగా రాష్ట్రంలో టీఎస్టీ కూడా ఉంది. టీఎస్టీ అంటే తెలుగు తమ్ముళ్లకు సంబంధించిన సర్వీస్ టాక్స్. జన్మభూమి కమిటీల నుంచి ప్రాజెక్టుల వరకు ప్రతి విషయంలో తెలుగుదేశం సర్వీస్ ట్యాక్స్ (టీఎస్టీ) కట్టాల్సిన పరిస్థితి నెలకొంది అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. టీడీపీ అవినీతిపై తరువాయి 2లో

### బాబు ఉన్నంతకాలం

## ఏపీకి ప్రత్యేక హోదా రాదు

- ప్రాజెక్టుల పేరుతో అంతా అవినీతే
- సొమ్ము ఇస్తే లెక్కలు చూపించరు
- టీడీపీ సర్కారుపై విరుచుకుపడిన బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని, అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం అది సాధ్యమయ్యే అవకాశమేలేదన్నారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు. మట్టి నుంచి ఇసుకదాకా, పోలవరం నుంచి పట్టిసీమ దాకా లక్షల కోట్ల అవినీతి జరిగిందని, ఆఖరికి బడిపిల్లల టాయిలెట్ల కోసం ఇచ్చిన నిధులను కూడా చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు ఆసాంతం నాకేశారని మండిపడ్డారు.

అరుణ్ జైట్లీ సూచించినట్లు స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేస్తే.. హోదా హామీ ద్వారా ఏపీకి దక్కాల్సిన అన్నిటికి తరువాయి 2లో

## చంద్రయాన్-2 ప్రయోగం అక్టోబర్‌కు వాయిదా

చెన్నై: చంద్రుడిపై మరిన్ని పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహించ తలపెట్టిన చంద్రయాన్-2 అంతరిక్ష ప్రయోగం అక్టోబర్‌కు వాయిదా పడింది. ఏప్రిల్‌లో దీన్ని ప్రయోగించాలని ఇస్రో భావించింది. అయితే నిపుణులు కొన్ని పరీక్షలు చేపట్టాలని సూచించడంతో.. తాజాగా నిర్ణయం మార్చుకుంది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ కె.శివన్ శుక్రవారం పాత్రికేయులకు వెల్లడించారు. పూర్తిగా దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రూ.800 కోట్ల వ్యయంతో ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపడుతోంది. జీఎస్‌ఎల్వీ ద్వారా ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌లను చంద్రుడిపైకి పంపుతోంది. తొలిసారి చంద్రుడి దక్షిణ ధ్రువంలో రోవర్‌ను దింపేందుకు ఇస్రో ప్రయత్నిస్తోంది.

**29న జీశాట్-6ఏ ప్రయోగం:**

జీశాట్-6ఏ ఉపగ్రహాన్ని మార్చి 29న ప్రయోగించనున్నట్లు ఇస్రో ప్రకటించింది.









# వైభవంగా శ్రీశ్రీశ్రీ నూకాంభిక అమ్మవారి పండుగ మహోత్సవములు





పెదగంట్యాడ: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 47వ వార్డు హిమాచల్ నగర్ లో శ్రీశ్రీశ్రీ నూకాంభిక అమ్మవారి పండుగ మహోత్సవములు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 23వ తేదీనుంచి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మ వారికి ప్రత్యేక పూజలను భక్తులు అత్యంత భక్తితో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది అమ్మవారికి కొత్త అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలను, కుంకుమార్చనలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు, ఆదివారం అనుపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



**వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 17వవార్డు జాలారిపేట గ్రామంలో శనివారం సందర్శించారు. గ్రామ ప్రజలను స్వయంగా అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా జాలారిపేటలో మరుగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు వంశీకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. చాలామంది మత్స్యకారులకు ఇళ్ళు లేకపోవడం వలన అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని వాపోయారు. స్థానిక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నీలరెడ్డి, రమణారెడ్డి, దాసరాజు, గురునాథ్, పరసన్న(గ్రామ అధ్యక్షుడు), రవిరెడ్డి, శ్రీను, ఆదినారాయణరెడ్డి, శ్రీధర్, వాసుపల్లి శ్రీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.**

## ప్రజల సమస్యలపై సభ్యులు చర్చించి సమీక్ష జరపాలి

### జిల్లా ప్రజాపరిషత్ ఛైర్ పర్సన్ లాలం భవానీ భాస్కర్



విశాఖపట్నం: జిల్లాలో ప్రజల సమస్యలపై సభ్యులు చర్చించి సమీక్ష జరపాలని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్ పర్సన్ లాలం భవానీ భాస్కర్ కోరారు. శనివారం సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ సమావేశము ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలకు పరిష్కార వేదిక అని దీనిని అందరూ వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముందుగా తాగునీటి సమస్య సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించిన చర్చలో జిల్లాలో ఎన్ని బోర్లు కావలసి యున్నదో దానికి ప్రణాళిక అవసరమన్నారు. ఏజెన్సీకి రూ.112 కోట్లు వివిధ పనులకు విడుదల కాబడ్డాయని, పనులు జరుగుతున్నా యన్నారు. విశాఖ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌లుగా విధులు నిర్వహించిన పలువురు మాజీ అధ్యక్షులకు సన్మానం నిర్వహించారరు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రముఖ వ్యాపారవేత్త లాలం భాస్కర్‌ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ జిల్లా పరిషత్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ అధ్యక్షులను గుర్తు చేసుకొని వారిని, వారి కుటుంబ సభ్యులను సన్మానిం చడం మంచి సాంప్రదాయమని, వారి సేవలను గుర్తు చేసు కోవడం స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ్, జెసి-2 ఎ.సిరి, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడిన బాలికకు ఆర్థిక సహాయం అందజేత

యానాం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన బాలికకు రోటరీ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం ఉదయం 216 జాతీయ రహదారిలో జివిఎస్ రెసిడెన్సీలో రోటరీ క్లబ్ యానాం ఫ్రెంచి సభ్యులు తమకు వచ్చిన లక్షా 25 వేల నగదును బాలిక కుటుంబ సభ్యులకు అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు గాజుల బ్రహ్మానందం (బాబి), కార్యదర్శి సత్యకుమార్, గౌరవాధ్యక్షుడు నున్నా వెంకట రామకృష్ణారావు, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



కోటవురట్ల : మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత పుట్టిన రోజు సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షలు లాలం కాశీనాయుడు అధ్వర్యంలో రోగులకు పండ్లు రొట్టె మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు సుంకర బాబ్జీ, జీరెడ్డి నానిబాబు, పినపాత్రుని గుర్రయ్య దొర, స్వామినాయుడు పాల్గొన్నారు.

### రైతులు ఆందోళనలతో డిపాజిట్ దారులు లేక అప్పన్న వివిధ ఫలసాయముల వేలం వాయిదా

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి వారికి చెందిన 16 చోట్లవున్న వివిద ఫలాశయములుకు నేడు బహిరంగ వేలంలకు కొండాద్రిగువన సీతారామరాజు కళ్యాణమండపం నందు దేవస్థానం అధికారులు ఏర్పాటుచేయగా ఇది తెల్సిన చుట్టుప్రక్కల రైతులు దేవస్థానం ఈ ఓ ఆఫీసుకి టీటీడీ వద్దకు చేరుకొని ఆందోళన చేయగా ఈ గందరగోళంలో వేలం పాటకు ఎవక్క ఫలసాయంకు పాటదారుల డిపాజిట్ దక్కలేదు అధికారులు మధ్యాహ్నం 1 గంటవరుకు వేచి చూసి వేలంపాటను వాయిదా వేశారు తరువాత వేలంపాట తేదీని త్వరలో వెల్లడించి వేలంపాట మళ్ళీ నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## కేంద్రం బాధ్యత విస్మరించింది : - కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు విమర్శ



విజయనగరం : జాతీయ పార్టీలకు రోగాలొచ్చాయని, కేంద్రంలో బాధ్యత గల ప్రభుత్వం ఉందనిపించడం లేదని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. రాజకీయంగా జాతీయ పార్టీలకు వేరే ఎజెండాలుంటాయని, ఏపీ ప్రయోజనాల గురించి అవి స్పందిస్తాయని తాను అనుకోవడం లేదని ఆయనన్నారు. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత ఆయన తొలిసారిగా శనివారం జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీయే నుంచి బయటకు రావాలన్న నిర్ణయం ఏకపక్షం కాదన్నారు. విభజన హామీల అమలు గురించి తాము నాలుగేళ్ళుగా కేంద్రాన్ని అడుగుతూనే ఉన్నామని, దశలవారీగా పోరాడాలన్న నిర్ణయానికి అనుగుణంగానే గత్యంతరం లేని పరిస్థితుల్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టామని ఆయన పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఎంతమంది సభ్యులున్నారో లెక్కపెట్టలేమని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినపుపడు స్పీకర్ బాలయోగి ఎంతో హుందాగా, సమర్ధవంతంగా సభను నడిపించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు. తెలుగు జాతి జోలి పట్టడం లేదని, ధర్మం నిర్వర్తించమని మాత్రమే కేంద్రాన్ని అడుగుతోందన్నారు. తెలుగు జాతిని గిల్లితే వారి ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పదేళ్ళ టైమ్ ఉందని కేంద్రం అనడం సబబు కాదన్నారు. తాము ఎవరి హెచ్చరికలకూ లొంగేది లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అవినీతి కేసుల పరిష్కారం ఏడాది లోగా పూర్తి కావాలనే అంశం ఎందుకు మరుగున పడిందో అర్థం కావడం లేదన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ఏపీలో వృద్ధి రేటు అధికంగా ఉందన్నారు. ఈ కారణంగా సహాయ నిరాకరణ చేస్తామనడం భావ్యం కాదన్నారు. రాష్ట్రాన్ని హేతుబద్ధత లేకుండా విభజించిన కాంగ్రెస్ ఇప్పుడు రాష్ట్రానికి ఏ విధంగా జరుగుతుందో మాత్రం చెప్పడం లేదన్నారు. పౌర విమానయాన శాఖా మంత్రిగా తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించానన్నారు. రాజకీయంగా తమకు ఎలాంటి రహస్య ఎజెండా లేదని అశోక్‌గజపతి స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఆయనకో దణ్ణం అని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ గురించి తాను ఎక్కువ మాట్లాడబోనని అంటూనే తాము ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల్లోకి రావడం లేదని, ఓడిపోయినా ప్రజల మధ్యే ఉంటామని వ్యాఖ్యానించారు. జాతీయ ప్రాజెక్ట్ పోలవరం భూ సేకరణకు రాష్ట్రం నిధులివ్వాలని ఆయన అనడాన్ని అశోక్‌గజపతి ఆక్షేపించారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అర్ధ రహితమైన ప్రకటనలు చేయడం సమంజసం కాదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు బొద్దుల నరసింగరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, పార్టీ నాయకులు కర్రోతు వెంకట నరసింగరావు, కరణం శివరామ కృష్ణ, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత తొలిసారిగా జిల్లాకు వచ్చిన అశోక్ గజపతికి తెలుగు తమ్ముళ్ళు ఘనంగా స్వాగతం పలికారు. వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్లు, మోటార్ బైక్‌ల ర్యాలీతో ఆయనను స్వాగతించారు. ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడళ్ళ మీదుగా బంగ్లాకు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా అశోక్ గజపతి కోట జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Short Tender Notice No.68/2017-18/E.E-IVA/D.B/GVMC, Dt:19-03-2018

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 1 No |
| 02. Value of Works | : | Rs.5,37,309.10 |
| 03. Down Loading Starting Date | : | 19-03-2018 @ 6.00 PM |
| 04. Down Loading End Date | : | 26-03-2018 @ 3.00 PM |
| 05. Last date for submission of bids | : | 26-03-2018 @ 4.00 PM |
| 06. Technical bid Opening Date | : | 26-03-2018 @ 5.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact E.E-IV before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.

For COMMISSIONER

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి


## ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం

భీమునిపట్నం : ప్రపంచ కుష్టువ్యాధి నివారణోత్సవం సందర్భంగా భీమునిపట్నం టి.బి వైద్యుల సిబ్బంది శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నుండి గంటస్తంభం వరకూ ర్యాలీ నిర్వహించారు.

ఈసందర్భంగా వైద్యులు సి.హెచ్ కనకదుర్గ మాట్లాడుతూ క్షయవ్యాధి అంటు వ్యాధి కాదని , రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, వస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్ళాలని అన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా కళ్ళు పరీక్ష,ఎక్స్ రే చేయించుకోవాలని చెప్పారు. ప్రతి క్షయ వ్యాధిగ్రస్తునికి వ్యాధి చికిత్స సమయంలో (ఆరు నెలల వరకు) నెలకు రూ.500 చొప్పున పోషకాహారం కొరకు ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు.

ఇంకా ఈ కార్య క్రమంలో వైద్యులు సుగుణ, డి.సిద్దార్ధ సిబ్బంది చందు,ప్రేమ్ కుమార్,చక్రవర్తి. తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మీది తొందరపాటు..

నెరవేర్చిందని వెల్లడించారు. తెలుగుదేశానికి, ఏపీ ప్రజలకు భాజపానే నిజమైన మిత్రుడని పేర్కొన్నారు. ఏపీకి ఇచ్చిన కేంద్ర విద్యాసంస్థలు, ఎయిమ్స్, ఇతరత్రా అంశాలు, విభజనచట్టంలోని అంశాలను అమిత్‌షా లేఖలో ప్రస్తావించారు. మూడు ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మార్చినట్లు పేర్కొన్నారు. అమరావతిలో రైల్‌రోడ్ నిర్మాణానికి, 180 కి.మీ రింగ్‌రోడ్డుకు నిధుల విషయాన్ని ప్రస్తావించారు. కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. మెట్రో రైలు ప్రాజెక్టుకు సూత్రప్రాయ అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు.

### ఆచితూచి తీసుకున్న నిర్ణయం మాది

ఇవ్వలేదని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఒక పరిశ్రమ ఏడాదికి రూ.200కోట్లు వరకూ పన్నులు కడుతోందని.. కేంద్రం మన దగ్గరే పన్నులు వసూలు చేసుకుంటోందని మండిపడ్డారు. కేంద్రం తొలి నుంచి ఏదో దురుద్దేశంతోనే ఉందని.. హోదాతో సమానంగా ప్యాకేజీ ఇస్తామన్నారు. అది ఏమైందని ప్రశ్నించారు. కో ఆపరేటివ్ ఫెడరలిజానికి తెలుగుదేశం చిహ్నమని ఆనాడు ఎన్టీఆర్ దీనికోసం కృషి చేశారని వివరించారు. రాష్ట్రానికి వచ్చే డబ్బులు కేంద్రం తీసుకునే వాటిని ఇస్తూ మళ్లీ తమకేదో ఇస్తున్నామన్నట్లు మాట్లాడుతున్నారన్నారని వ్యాఖ్యానించారు. పక్క రాష్ట్రాలతో సమానంగా ఎదిగేదాకా సాయం చేయాలని అడిగామని.. కాంగ్రెస్ కంటే భాజపానే ఎక్కువ అన్యాయం చేసిందననే భావన ప్రజల్లో నెలకొని ఉందని తెలిపారు. కనీసం మీరు విభజన చట్టంలో పెట్టినవి కూడా నెరవేర్చకుండా ఎలా సమర్థించుకుంటారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్ కోసం 1000 ఎకరాలు భూమి ఇచ్చామని .. కేంద్రానికి ఇచ్చిన భూమిని అభివృద్ధి చేసుకుంటే మనమే విమానాశ్రయం నిర్మించుకోగలిగేవారమని ఆవేదన వ్యక్తం చేశారు. లేఖలో అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే తదిరాల గురించి ప్రస్తావించారని.. దేశంలో చాలా రాష్ట్రాల్లో జాతీయ రహదారులు అభివృద్ధి చేస్తున్నారని.. ఏ రాష్ట్రాల్లో ఎంత ఖర్చు పెట్టారో చర్చించడం మొదలెడితే చాలా విషయాలు చర్చకు వస్తాయన్నారు . ఆనాడు హైదరాబాద్‌కు 160 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డును కేంద్రం ఎలాంటి సాయం అందించకున్నా తాను అభివృద్ధి చేసిన సంగతి గుర్తుపెట్టుకోవాలన్నారు. గుంతకల్లు రైల్వే లైను గురించి ప్రస్తావిస్తూ.. రాష్ట్రం ప్రాజెక్టులోని 50శాతం డబ్బులు.. దానికి అవసరమయ్యే భూమి ఇస్తే కేంద్రం దాన్ని పూర్తి చేస్తుందని చెప్పారు. దీన్ని కూడా రాష్ట్రానికి ఏదో మేలు చేసినట్లు మాట్లాడుతున్నారంటూ దుయ్యబట్టారు.

**ఏపీ అంటే అంత చిన్న చూపా? కేంద్రాన్ని ప్రశ్నించిన చంద్రబాబు**

సభ లేనప్పుడు ఎక్కడికక్కడ ప్రజల్లోకి వెళ్లాలని.. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు తెలియజేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతలకు సూచించారు. పార్లమెంటులో చోటుచేసుకుంటున్న పరిణామాలపై చంద్రబాబు నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పోరాటం మరింత ఉద్ధృతం చేయాలని.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని.. ప్రజల హక్కులు పరిరక్షించాలని వివరించారు. కేంద్రాన్ని మనం ఏం అడుగుతున్నాం..? వాళ్లు ఎందుకు ఇవ్వడంలేదు.. మిగిలిన రాష్ట్రాలకు ఎలా ఇస్తున్నారు..? అనే దానిపై ప్రజలను చైతన్యపరచాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒకవైపు మనరాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయి, మరోవైపు ఈశాన్య రాష్ట్రాలకు 3వేల కోట్ల రూపాయలు ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే అంత చిన్నచూపా..? అని సీఎం సూటిగా కేంద్రాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ పెడితే కేంద్రానికి ఎంతో లాభమని జీఎస్‌టీ, ఐటీ ద్వారా భారీగా ఆదాయం కేంద్రమే పొందుతోందని ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చెప్పారు. భారీగా ఆదాయం పొందుతూ కూడా రాష్ట్రాలపై కేంద్రం శీతకన్ను వేయడం దురదృష్టకరమని అన్నారు. అభివృద్ధి మాది... ఆదాయం మీదా..? అని ప్రశ్నించారు. భూమి, నీళ్లు, కరెంటు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వమేనని.. కానీ ఆదాయంలో అధికభాగం పొందేది కేంద్రం అని స్పష్టంచేశారు. ఇది సబబు కాదు.. ఈ పరిస్థితులు మారాలన్నారు. కియా మోటార్స్, హీరో మోటార్స్‌తో కేంద్రానికి ఎంత ఆదాయం వస్తుంది..?.. దీనికి ప్రతిగా రాష్ట్రాన్ని కేంద్రం ఎందుకు ఆదుకోదు అని ఆయన పేర్కొన్నారు. మన కష్టంతో వరుసగా నాలుగేళ్లు రెండంకెల వృద్ధి సాధించామని సీఎం గుర్తుచేశారు. సగటున ఏడాదికి 10.5శాతం వృద్ది సాధించామని... స్వయంకృషితో ప్రగతి సాధిస్తూ అన్ని రంగాల్లో సమ్మిళిత వృద్ధి చెందుతున్నామని వివరించారు.

### ఎస్‌బీఐకి రూ.250 కోట్ల టోకరా

పోలీసులు తెలిపారు. చెన్నై సహా పలు ప్రాంతాల్లో ఏడు శాఖలున్న నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ నెలసరి చిట్టీలు కట్టిన వారికి కూడా తిరిగి నగదు చెల్లించలేదన్నారు. నెలవారీ చిట్టీల రూపంలో 21వేల మంది నుండి రూ. 75 కోట్లు వసూలు చేసినట్లు ఎకనమిక్ అఫెన్స్ వింగ్(ఇఒడబ్ల్యు) పోలీసులు తెలిపారు. 2017 అక్టోబరులోనే ఈ కంపెనీ దివాలా తీసినట్లు పేర్కొన్నారు. 2010 నుంచి ఈ సంస్థ నకిలీ దస్తావేజులతో రూ.250కోట్ల మేర రుణాలు పొందినట్లు ఎస్‌బీఐ వెల్లడించింది.

### ఎక్కడచూసినా లంచం.. లంచం.. అవినీతి

మండిపడ్డారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా గుంటూరు జిల్లా నర్సారావుపేట పట్టణంలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు. అశేషంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. టీఎస్టీతోపాటు నర్సారావుపేట నియోజకవర్గంలో కేఎస్టీ ట్యాక్స్ కూడా కట్టాల్సిన పరిస్థితి నెలకొందని, రైల్వే కాంట్రాక్టుల నుంచి విద్యుత్ ప్రాజెక్టులు వరకు, కొటప్పకొండ కాంట్రాక్టు నుంచి మద్యం కాంట్రాక్టుల వరకు, కొత్త సినిమా రిలీజైనా ఆఖరికీ ఆటోలు, తోపుడు బండ్ల నుంచి కేఎస్టీ వసూలు చేస్తున్నారని నర్సారావుపేట టీడీపీ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తారు. ఇలా టీఎస్టీ, కేఎస్టీ పేరుతో ప్రజల్ని దోచుకుంటున్నారని, ఎక్కడచూసినా లంచం, లంచం, లంచం ఇదే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధిలో పురోగతి సాధించిందో లేదో తెలియదుకానీ, అవినీతిలో మాత్రం దేశంలోనే నంబర్ వన్ పురోగతి సాధించిందని దుయ్యబట్టారు. నర్సారావు పేట నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుచేయాలని, నర్సారావు నుంచి చీరాల వరకు రోడ్డును నాలుగులైన్లుగా విస్తరించాలని, పెరుగుతున్న అవసరాల మేరకు నర్సారావుపేటలో మరో మంచినీటి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని ప్రజలు అడుగడుగునా తనను కలిసి అర్జీలు సమర్పిస్తున్నారని వైఎస్ జగన్ తెలిపారు. ఈ సమస్యలను టీడీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా ఒక్క ఏడాది కూడా వరి వేసుకునే పరిస్థితి లేదని రైతులు నాకు చెప్పారు. నాగార్జున సాగర్ కుడి కాల్వలో నీళ్లు ఉన్నా.. రైతులు వరి పంట పండించలేకపోతున్నారు. నాగార్జున సాగర్ పూర్తి నిల్వ సామర్థ్యం 310 టీఎంసీలు. నవంబర్ 1, 2017 నాటికి సాగర్‌లో 274 టీఎంసీల నీళ్లు ఉన్నా.. రైతులకు వరి పంట వేసుకునేందుకు నీళ్లు ఇవ్వలేదు. నాగార్జున సాగర్ ఎడుమకాలువ ద్వారా తెలంగాణలోని రైతులు ప్రతి సంవత్సరం వరి పండిస్తున్నారు. కేసీఆర్ ఎడుమ కాలువలో వరి పండిస్తున్నారు. ఇక్కడ చంద్రబాబు మాత్రం సాగర్ కుడికాలువ ద్వారా వరికి నీళ్లు ఇవ్వడం లేదు. మరి కేసీఆర్‌కు ఉన్నదేమిటి? చంద్రబాబుకు లేనిదేమిటి? చంద్రబాబుకు లేనిదేమిటో.. కేసీఆర్‌కు ఉన్నదేమిటో తెలుసా.. ఓటుకు కోట్లు కేసు. అడ్డగోలు అవినీతి సంపాదనతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి.. చంద్రబాబు ఆడియోటేపులు, వీడియోటేపులతో దొరికిపోయాడు. ఆ ఆధారాలన్నీ కేసీఆర్ దగ్గర ఉన్నాయి. అందుకే కేసీఆర్‌ను నీళ్లు అడిగే ధైర్యం చంద్రబాబు చేయలేకపోతున్నారు. ఈ నాలుగేళ్లో చంద్రబాబు ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేదు. వరి మొదలు కందులు, పెసలు, పత్తి, మిర్చి, ఇలా ఏ ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేదు. ఆఖరికీ మార్కెట్‌యార్డుల్ని కూడా అవినీతి కేంద్రాలుగా మార్చారు. రైతన్న మార్కెట్ యార్డుకు వెళితే ఏ పార్టీ అని అడుగుతున్నారు. రైతన్న పంటను అమ్ముకోవాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి. సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లు తీసుకోవాలంటే లంచాలు ఇవ్వాల్సిందే. రాష్ట్రవ్యాప్తంగా రైతన్న పరిస్థితి దయనీయంగా ఉంది. చంద్రబాబు నాలుగేళ్ల పాలన చూశాం. ఈ నాలుగేళ్ల పాలనలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరు. రైతులు, మహిళలు, నిరుద్యోగుల సహా అందరినీ చంద్రబాబు మోసం చేశారని జగన్ విమర్శించారు.

### బాబు ఉన్నంతకాలం ఏపీకి ప్రత్యేక హోదా రాదు

అన్ని మేళ్లూ అందుతాయని, ఈ విషయంలో బీజేపీపై ఎలాంటి అనుమానాలు అవసరంలేదని వీర్రాజు స్పష్టం చేశారు. అయితే అవినీతిలో కూరుకుపోయిన చంద్రబాబు మాత్రం అందుకు సుముఖంగా లేరని, తన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఆయన రాష్ట్రాన్ని బలిపెడుతున్నాడని పేర్కొన్నారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. మాజీ మిత్రుడిపై భారీ స్థాయిలో విమర్శల బాంబులు పేల్చారు.

**సర్వం అవినీతిమయం**

ఏపీ వరదాయిని పోలవరంతోపాటు పట్టిసీమ, రాయలసీమ ప్రాజెక్టులు అవినీతికి నిలయంగా మారాయని సోము వీర్రాజు తెలిపారు. పట్టిసీమలో అవినీతి తవ్వడానికి గునపలు చాలవు. ఒక ట్రాక్టర్ మట్టి తీయడానికి 4 లక్షల తినేస్తున్నారు. పట్టిసీమ 1125 కోట్ల నుంచి మొదలై 1667 కోట్లకు వెళ్ళింది. 24 పంపులు వేసి, 30 పంపులకు లెక్కలు కట్టారు. టెండర్లలో లేనివాటికి కోట్లు కుమ్మరించారు. మట్టి పేరుతో 67 కోట్లు నొక్కేశారు. జన్మభూమి కమిటీల పేరుతో ఒక్కో ఇంటికి రూ.20 వేలు వసూళ్లు చేస్తున్నారు. కొత్త పింఛన్ కు మూడు నెలల డబ్బులు ముందే తీసుకుంటున్నారు. నీరుచెట్టు ఓ నాటకం. ఆఖరికి స్కూళ్లలో ఆడపిల్లల కోసం కట్టిన టాయిలెట్ల నిర్వహణలోనూ చంద్రబాబు అండ్ కో నిధులు నాకేస్తున్నారు అని వీర్రాజు చెప్పారు.

# సమాజమే ప్రయోగశాల

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీః ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు సమాజమే ప్రయోగశాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న 'సివిల్ ఇంజనీరింగ్ సిద్ధాంతం నుంచి ఆచరణ' సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా యువత నడవాలన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో ప్రత్యక్ష జ్ఞానం కొరత ఉందన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ ఆర్కిటెక్చర్, ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర విభాగాలతో కలసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విశాఖ నగరం ఎంతో వైవిధ్యమైన వాతావరణాన్ని కలిగి ఉంటుందన్నారు. తరచూ తుఫానుల బారిన పడటం జరుగుతుందని, వీటిని పరిగణలోనికి తీసుకోవాలన్నారు.

విభాగాధిపతి ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రాక్టికల్స్‌లో ప్రత్యక్ష జ్ఞానాన్ని, నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఆచార్య పి.వి.వి సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన 10కెవి సౌర విద్యుత్ వ్యవస్థను, వాతావరణ అంచనా పరికరాలను వీసీ నాగేశ్వర రావు ప్రారంభించారు.

# అత్యున్నత ప్రమాణాలకు గుర్తింపు గీతం 'అటానమస్' హోదా

## జిమ్ 30 వ వార్షికోత్సవంలో వైస్-ఛాన్సలర్



విశాఖపట్నం :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత 38 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాల కారణంగానే నాక్ ఎ+ గ్రేడ్‌తో పాటు ఇటీవల జాతీయ స్థాయిలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) స్వయంప్రతిపత్తి (అటానమీ) హోదా ను ప్రకటించిందని విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 30 వ వార్షికోత్సవ సభకు శనివారం ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. దక్షిణ భారతదేశం మొత్తం మీద ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, ఫార్మశీ, లా, మెడిసిన్, నర్సింగ్, సైన్స్, సోషల్ సైన్స్, మేనేజ్‌మెంట్, అంతర్జాతీయ వాణిజ్య విభాగాల కలయికతో 'అటానమీ' హోదాను పొందిన ఏకైక డీమ్డ్ విశ్వవిద్యాలయాంగా 'గీతం' కు దక్కిందన్నారు.

కార్యక్రమానికి గౌరవ అతిధులుగా హాజరైన అగ్రిస్క్ డేటాఅనలటిక్స్ సంస్థ సిఇఓ రవిశంకర్ మంతా, గీతం పూర్వ విద్యార్థి, 48 డిగ్రీస్ సంస్థ సహ వ్యవస్థాపకుడు ఫిలిప్ జాన్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విద్యా బోధనలో పాటిస్తున్న అంతర్జాతీయ ప్రమాణాలను ప్రశంసించారు. సుదీర్ఘ కాలం నుంచి నిర్వహణలో ఉన్న డీమ్డ్ విశ్వవిద్యాలయాలను దాటి గీతం 'అటానమీ' హోదాను పొందడం విద్యా ప్రమాణాలకు సూచిక అని వారు అభినందించారు. కార్పొరేట్ రంగంలోకి ప్రవేశించే యువతరం నైతిక విలువలకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ప్రిన్సిపాల్ పి.షీలా వార్షిక నివేదికను సమర్పించారు.

కార్యక్రమంలో భాగంగా 'ప్రగతి' కళాశాల సావనీర్‌ను అతిధులు ఆవిష్కరించారు. ఎంబిఎలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాళ్ళబండి గిరీష్ చంద్రకు గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేరిట బంగారు పతకాన్ని, బిబిఎమ్ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎ.నాగసౌమ్యశ్రీకి డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి బంగారు పతకాన్ని అందజేశారు.

# మార్చి 31 లోగా పన్నులు చెల్లించండి - అపరాధరుసుం నుండి వెసులుబాటు పొందండి

## - డిసిఆర్ సోమన్నారాయణ

విశాఖపట్నం : మార్చి 31 వ తేదిలోగా ఇంటిపన్ను, నీటిచార్జీలు వెంటనే చెల్లించి చట్టపరమైన చర్యలు, మరియు అపరాధ రుసుముల నుంచి వెసులబాటు పొంది నగరాభివృద్ధికి తోడ్పడవలసినదిగా డిసిఆర్ సోమన్నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్ధం అన్ని జోనల్ కార్యాలయాల యందుగల సౌకర్యం కేంద్రాలు మీ సేవా కేంద్రాలు రాబోవు సెలవు దినములయందు అనగా తేది.25.03.2018 మరియు 26.03.2018 ( అది, సోమవారములలో) కూడా ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు తెరువబడి పన్ను వసూళ్ళు చేపట్టబడును. కావున ప్రజలు సదరు విషయాన్ని గమనించి మహా విశాఖ నగర పాలక సంస్థ పురోగతికి తోడ్పడవలసినదిగా కోరడమైనది.

# సీతారాముల కళ్యాణానికి ఘనంగా పందిరరాట మహోత్సవం



మాధవధార : మాధవధార కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్ష, కార్యదర్శి భగవతి శ్రీరామూర్తి, సనపల అప్పలస్వామి తెలియజేసారు. ఈ సందర్భంగా శనివారం ప్రముఖ కాంట్రాక్టర్ సనపల సత్యనారాయణ, పద్మావతి దంపతులు చేతుల మీదుగా కోదండ రామాలయం అవరణలో పందిరి రాట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం తమకు ఎంతో అనదంగా ఉందని అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ మాధవ యువజన సమాజం సభ్యులను అభినందించారు. ఈ కార్యమ్రంలో శ్రీ మాధవ యువజన సమజం ఉపాధ్యాక్షులు సనపల శ్రీకాంత్, సహయ కార్యదర్శి నంబాళ్ళ సురేష్, కోశాధికారి సనపల హరిబాబు, దేవాదాయ శాఖ పప్పల శ్రీను, మార్కెటింగ్ ఛైర్మన్ నంబాళ్ళ ఈశ్వరరావు, గ్రంధాలయం ఇన్‌చార్జ్ గొల్లపల్లి లక్ష్మణరావు, సభ్యులు మెట్ట గంగాధర్‌రావు, నంబాళ్ళ ఉదంతరావు, శ్రావణ్, శివసాగర్, మణికంఠర, రమణమూర్తి తదితరులు పాల్గోన్నారు.


# మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కుటుంబ సభ్యులకు సన్మానం



కోటవురట్ల : విశాఖపట్నం జిల్లా పరిషత్‌లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా తంగేడు రాజుల కుటుంబం నుంచి విశాఖ జిల్లా మొట్ట మొదటి జిల్లా పరిషత్ చైర్మన్ రాజాసాగి నారాయణ మూర్తిరాజు తనయుడు వైయస్సార్ సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి రాజాసాగి సీతారామరాజు(దత్తుడుబాబు)ను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాష్కర్ పాల్గొన్నారు.

# సియంఆర్ భవనం పై కప్పు కూలిన ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు పూర్తి వైద్యం అందించాలి



గాజువాక : సి.యం.ఆర్ మాల్ భవనం నిర్మాణంలో జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులైన భవన నిర్మాణ కార్మికులకు పూర్తి వైద్యం అందించి, వారికి తగిన న్యాయం చేయాలని సి.పి.ఐ శనివారం డిమాండ్ చేసింది. శుక్రవారం తెల్లవారు జామున జాతీయ రహదారి గాజువాక ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో సి.యం.ఆర్ సంస్థ నూతనంగా నిర్మిస్తున్న సి.యం.ఆర్ మాల్ పై కప్పు కూలిన సంఘటనలో 7గురు భవన నిర్మాణ కార్మికులు గాయాలపాలైన విషయం తెలిసిందే. అయితే దీనిపై స్పందించిన గాజువాక సి.పి.ఐ జోన్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించింది. ఈ సందర్భంగా సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జె.స్టాలిన్ మాట్లాడుతూ ఎటువంటి భద్రత ప్రమాణాలు పాటించుకుండా భవనాన్ని నిర్మాణం చేపడుతున్న యాజమాన్యాన్ని, గుత్తేదారునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, క్షతగాత్రులకు తగిన పరిహారం చెల్లించి వైద్యం అందించాలని డిమాండ్ చేసారు. తగిన న్యాయం జరిగే వరకు క్షతగాత్రులకు అండగా ఉంటామని అన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన వారిలో సి.పి.ఐ నేతలు టి.సాంబమూర్తి, పోలారావు, అప్పారి విష్ణుమూర్తి, జి.ఆనంద్‌లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బెజవాడలో ఏపీడబ్ల్యూజేఎఫ్ దశాబ్ది ఉత్సవాలు

## విశాఖ నుండి నేడు జర్నలిస్టుల ప్రయాణం

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏర్పడి పదేళ్ల పూర్తయిన సందర్భంగా సోమవారం విజయవాడలో భారీ ర్యాలీ, దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, మహావిశాఖ నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ్; ఎస్.అనురాధలు తెలియజేశారు. ఆరోజు ఉదయం 10 గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం నుండి బందర్ రోడ్డులోని తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పదేళ్ల పండగ సమావేశం జరుగుతుందని వివరించారు. విశాఖపట్నం అర్బన్, రూరల్ జిల్లా నుండి ఆదివారం సాయంత్రం జర్నలిస్టులు బస్సుల్లో విజయవాడకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. సాయంత్రం 7 నుండి 8 గంటల మధ్య జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం నుండి బస్సు బయల్దేరుతుందని వివరించారు. భీమిలి, పద్మనాభం, తగరపువలస, పెందుర్తి, గాజువాక, గోపాలపట్నం, నగరానికి చెందిన జర్నలిస్టులు బస్సులో తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఛలో అమరావతికి విశాఖ అర్బన్, రూరల్ నుండి కనీసం వందమందికి పైగా జర్నలిస్టులు ప్రయాణం కానున్నారని వెల్లడించారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్క జర్నలిస్టు వినియోగించుకోవాలని కోరారు. ఛలో అమరావతికి బయల్దేరే జర్నలిస్టులు 7799966355, 9848291749 సెల్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.


# వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ పెళ్ళిరాట మహోత్సవం



సింథియా: శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సంధర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ పెళ్ళి రాట మహోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయం 45వవార్డు ఏకేసి కాలనీ (రాజీవ్‌కాలనీ) శ్రీ విఘ్నేశ్వర సీతారామ లక్ష్మణ హనుమాన్ సాయిబాబా సుబ్రమణ్యం అభయాంజనేయ ఆలయం వద్ద కళ్యాణ పెళ్ళిరాటను శనివారం వేసారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గుండపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది శ్రీ రామనవమి, శ్రీసీతారామ కళ్యాణ మహోత్సావాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు ఎటువంటి అసౌకర్యం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుండపు నాగేశ్వరరావు దంపతులు, జెర్రిపోతుల బాబురావు దంపతులు, గణేశ్‌మిశ్రా దంపతులు, గెదెలరమణ, అడపా రమణ, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుత పౌరులుగా నడచుకోవాలి

## రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి




ఆంధ్రా యూనివర్శిటీః ప్రతీ విద్యార్థి సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా నడచుకోవాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరిగ్ విభాగం వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన విభాగ దినోత్సవాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో గురువు భూమిక ఎంతో కీలకమన్నారు. సమాజంలో తన వంతు పాత్రను సమర్ధంగా పోషించాలన్నారు. భావ ప్రకటన నైపుణ్యం, ఆత్మస్థైర్యం, నిబద్దత కలిగి ఉండాలని సూచించారు. మంచి పనిని ధైర్యంగా చేయాలన్నారు. సమిష్టిగా పనిచేస్తే వ్యక్తి బలం పెరుగుతుందన్నారు. వ్యక్తిత్వ వికాసానికి, భావ నైపుణ్యాల అభివృద్దికి ప్రత్యేక శిక్షణ తీసుకోవాలన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ
'e' Procurement Tender Notice No.65/2017-18/S.E(W)/E.E-VI/DB/Dt:21-03-2018
01. Number of Works : 24 Nos
02. Value of Works : Rs.29709848/-
03. Down Loading Starting Date : 21-03-2018 @ 11.30 PM
04. Down Loading End Date : 06-04-2018 @ 04.00 PM
Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E-VI before applying for tender schedules and visit us: @www.apeprocurement.gov.in website.
E.E-VI
బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం

# ప్రజా సహకారంతోనే అభివృద్ధి : జోన్-5 జెడ్సీ చక్రధరరావు




గాజువాక: అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరగాలంటే ప్రజా సహకారం ఎంతో అవసరమని, వారి సహకారం ఉంటేనే అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా జరుగుతాయని జోన్-5 జెడ్సీ చక్రధరరావు పేర్కొన్నారు. శనివారం జోన్-5 కార్యాలయంలోని గాజువాక సంక్షేమ సంఘాల సమాఖ్య ఆద్వర్యంలో వాయిస్ ఆఫ్ గాజువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చక్రధరరావు పాల్గొని మాట్లాడుతూ గ్రీవెన్సీలో అంధిన ఫిర్యాదులను వార్డులవారిగా పరిశీలించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛవిశాఖలో ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. జోన్‌లో ఎటువంటి సమస్యలైన తమ దృష్టికి తెవాలని, సమస్య పరిష్కారానికి చొరవచూపడం జరుతుందని అన్నారు. ప్రతీ నెల ఇటువంటి కార్యక్రమాల నిర్వహించడం వలన మంచి పనులకు బాసటగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ అధికారులు రమణ, ఎంహెచ్ఓ డా.జయరాం, స్టీల్ ప్లాంట్, గాజువాక ట్రాఫిక్ సిఐలు జె.మురళి, లక్ష్మి, జీవీయంసీ అధికారులు, గాజువాక సంక్షేమ సంఘాల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పిల్లల భద్రత ప్రమాణం

బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు. పిల్లలను బడికి, ఇంటికి సురక్షితంగా తరలించే విషయమై కఠిన నిబంధనలను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలె. పాఠశాల బస్సులు, డ్రైవర్లకు సంబంధించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలె. ఎక్కడ ప్రమాదాలకు అవకాశం ఉన్నదో గుర్తించి చర్యలు తీసుకోవాలె. తల్లిదండ్రులకు కూడా భద్రతా సూత్రాలను బోధించి చైతన్యపరుచాలె. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా మీనాపూర్‌లో కారు ఢీకొని తొమ్మిదిమంది బడిపిల్లలు మరణించడం అత్యంత దారుణం. ఈ దుర్ఘటనలో మరో పన్నెండు మంది పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మొత్తం ఉదంతం రాజకీయవ్యవస్థ ఎంత మొద్దుబారిపోయి ఉన్నదో వెల్లడిస్తున్నది. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని దవాఖానకు తరలించడం వాహనం నడిపేవారి బాధ్యత. కానీ వాహనాన్ని నడుపుతున్న బీజేపీ నేత మనోజ్ బైతా ప్రమాదం సృష్టించిన బీభత్సాన్ని పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. బడిపిల్లలు ఉండేచోట వాహనాన్ని జాగ్రత్తగా నడుపాలనే కనీస అవగాహన ఉన్నా ఈ ప్రమాదం జరుగకపోయేది. ఈ ఉదంతంలో బీహార్ ప్రభు త్వం, బీజేపీ నాయకత్వం వ్యవహరించిన తీరు కూడా బాధ్యతారహితంగా ఉన్నది. తమ పార్టీ నాయకుడే ప్రమాదకారకుడని మొదటే అంగీకరించి చర్య తీసుకుంటే హుందాగా ఉండేది. కానీ మొదట్లో ప్రమాదకారకులు ఎవరో తెలువలేదు. వాహనంపై ఉన్న బీజేపీ గుర్తు మూలంగా ఆ పార్టీ నాయకుడనేది మొదట వెల్లడైంది. ఆ తరువాత ఆ వాహనం యజమాని మనోజ్ బైతా అనేది వెల్లడైంది. అయినా అతడిని పోలీసులు అరెస్టు చేయలేదు. బీజేపీ నాయకులు బైతా తమ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని బుకాయించారు. బైతా వాహనంలో ఉన్నాడా లేడా అనే సందిగ్ధం నెలకొన్నది. కానీ సీసీటీవీ దృశ్యాల ఆధారంగా బైతా స్వయంగా వాహనం నడుపుతున్నాడని వెల్లడైంది. ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా మారుతుండటంతో బీజేపీ నాయకులు బైతా ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. బైతా స్వయంగా వచ్చి లొంగిపోయే వరకు పోలీసులు అతడిని అరెస్టు చేయనే లేదు. బైతా వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించి ఉన్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీహార్‌లో మద్య నిషేధం అమలులో ఉన్నందున ఈ ఆరోపణలకు మరింత ప్రాధా న్యం ఏర్పడ్డది. బీహార్‌లో జేడీయూ- బీజేపీ కూటమి అధికారంలో ఉన్నందున బైతాను పోలీసులు వెంటనే అరెస్టు చేయలేదనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. ధరంపూర్‌లో జరిగిన ప్రమాదానికి అధికార యంత్రాంగం కూడా బాధ్యత వహించక తప్పదు. ఈ సర్కారు బడి 77వ నెంబరు జాతీయ రహదారికి యాభై మీటర్ల దూరంలోనే ఉన్నది. పిల్లలు ప్రతిరోజు బడికి వెళ్ళిరావాలంటే, ఈ రహదారి దాటాల్సిందే. దగ్గర్లోనే అతివేగంగా వాహనాలు తిరుగాడుతుంటాయి. బడిని అక్కడి నుంచి వేరే చోటికి మార్చాలని పేద తల్లిదండ్రులు ఎంతో కాలంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కానీ అధికార యంత్రాంగం పట్టించుకో లేదు. ఏదో ఒక రోజున ఘోర ప్రమాదం జరుగవచ్చునని తల్లిదండ్రులు భయపడుతూనే ఉన్నారు. ఇప్పు డు ఆ ఘోరం జరిగిపోయింది. అందుకే ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు ఆగ్రహంతో జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకున్నారు. ప్రమాదంలో పిల్లలు మరణించిన వెంటనే ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి నాలుగేసి లక్షల రూపాయల పరిహారాన్ని ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. కానీ ప్రభుత్వ యంత్రాంగం ముందే తల్లిదండ్రుల విజ్ఞప్తిని ఆమోదించి, బడిని వేరేచోటికి తరలించినట్టయితే పిల్లల ప్రాణాలు పోకపోయేవి. ఎంతో ఒత్తిడి వస్తే తప్ప స్పందించలేనంతగా ప్రభుత్వ యంత్రాంగం మొద్దుబారిపోయి ఉన్నది. ఇటీవలనే ఒక రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట అనేకమంది ప్రాణాలను హరించింది. పాతకాలపు ఈ ఒక్క వంతెన సరిపోవడం లేదని మరిన్ని నిర్మించాలని ఎంతో కాలంగా ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకొనేవారు లేరు. ఒక దుర్ఘటన జరిగిన కొందరు బలైతే కానీ అధికార యంత్రాంగంలో చలనం రావడంలేదు. ఇది పాలనా సంస్కృతికి సంబంధించిన అంశం. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా, చురుకుగా ఉంటే అనేక సమస్యలు అతి సులభంగా పరిష్కారమైపోతాయి. బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు.

# సీతారామ కల్యాణానికి సర్వం సిద్ధం

- అంగరంగ వైభవంగా ఏర్పాట్ల పూర్తి
- భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు.. చల్లని పానీయాలు





కంచరపాలెం : శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యుల వారి దివ్య ఆశీస్సులతో, శ్రీ విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి మంగళాశీస్సులతో.. లోక కల్యాణార్థమై అవతరించిన రామచంద్రుని వివాహం సీతమ్మ తల్లితో అంగరంగ వైభవంగా సోమవారం నిర్వహించేందుకు రామాలయాలన్నీ అత్యంత సుమనోహరంగా తీర్చిదిద్దుకున్నాయి. ఇందులో భాగంగా గ్రేటర్ విశాఖ 37వ వార్డు జైభారత్ నగర్, బర్మా క్యాంప్‌లో కొలువైయున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధమైనట్లు శ్రీ రామ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు. సీతారామ కల్యాణానికి అదిక సంఖ్యలో భక్తులు తరలిరానున్నారని, భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో తగిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. భానుడి ప్రతాపానికి గురికాకుండా ఉండేందుకు చలువ పందిళ్లు వేసి, చల్లని పానీయాలు, తీర్థప్రసాదాలు అందించేందుకు ఏర్పాటు చేశారు. బహు సుందరంగా తీర్చిదిద్దేందుకు ఈ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాకిజైభారత్ నగర గ్రామ అధ్యక్షుడు బొగ్గ శ్రీను తన స్వీయ నిధులతో రంగులు వేయించడంతో స్వామి వారి ఆలయం విద్యుత్ కాంతులతో దేదీప్యమానంగా సుమనోహరంగా రూపుదిద్దుకుంది. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు కల్యాణమూర్తులను అలరించిన ముత్యాల తలంబ్రాలను ఉచితంగా అందించనున్నట్లు శ్రీ రామ వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు పుక్కళ్ల ప్రసాద్, పిల్లి రాజు తెలియజేశారు. అనంతరం మహాఅన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సాయంత్రం స్వామి వారి తిరువీధి మహోత్సవాన్ని పూలపల్లకిలో రథంపై మేళతాళాలతో రకరకాల నేల వేషములతో ఊరేగించేందుకు ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. అనంతరం పరస నిర్వహిస్తారు. భజనలు, సేవా గరిడి కార్యక్రమాలతో ఈ కల్యాణం మహావైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు

## పూల్‌భాగ్ కాలనీలో మెగా స్కిన్ క్యాంప్

విజయనగరం : జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పూల్‌భాగ్‌లో నిర్వహిస్తున్న ఏడురోజుల మెగావర్క్ క్యాంప్‌లో శనివారం పూల్‌బాగ్ జడ్పీ హైస్కూల్‌లో మెగా చర్మవైద్యశిబిరం జరిగిందని నిర్వాహక కన్వీనర్ జిల్లా పోగ్రాం అధికారి డా.ఎన్‌విఎస్ సూర్యనారాయణ తెలిపారు. కాలనీలో గల ప్రజలకు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చర్మ సంబంధమైన వ్యాధులకు, సమస్యలకు డా.శ్రీహర్ష బృందం వైద్య సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. సుమారు 40 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డా.సూర్యనారాయణ తెలిపారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు చర్మవ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై డా.శ్రీహర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు.

మధ్యాహ్నం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లతో మాక్ పార్లమెంట్ నిర్వహించి ప్రస్తుతం సమాజంలో వివిధ సమస్యలు గురించి చర్చలు జరిపి వివిధ కోణాలలో చర్చించి పరిష్కారాలను ఆవిష్కరించే నిర్ణయాలు చేశారు. ఎంఆర్‌పిజి కళాశాల ప్రోగ్రాం అధికారి కె.రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఫ్రాన్సిస్, డా.ఉషారాణి, డా.సీతాకుమారి, డా.సరోజ్‌కుమార్, డా.గోపాల్, గోటిటి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

*: సంయుక్త కలెక్టర్-2 నాగేశ్వరరావు*

విజయనగరం : జిల్లాను క్షయవ్యాధిరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ కృషి చేయాలని సంయుక్త కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివరాం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరవున్న మీసేవ కేంద్రం నుంచి బయలుదేరే ర్యాలీకి జెసి-2 జెండావూపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంయుక్తకలెక్టర్ -2 మాట్లాడుతూ క్షయవ్యాధి రాకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందుజాగ్రత్తలు గురించి మరింత విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వ్యాధి సోకిన వారు వైద్యుని సలహా ప్రకారం మందులు వాడాలన్నారు. మందులు వినియోగం ద్వారా వ్యాధిపూర్తిగా నయమవుతుందన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు వచ్చే తుంపర్ల ద్వారా క్షయవ్యాధి వ్యాప్తి చెందుతుందని అన్నారు. హెచ్‌ఐవి రోగులకు క్షయ తొందగా వ్యాప్తి చెందుతుందని చెప్పారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినపుడు రుమాలును గాని, చేతులను గాని పెట్టుకొని తుమ్మితే మంచిదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మంచి వైద్యం, ఖరీదైన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆధునిక యంత్ర పరికరాలు కూడా ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయన్నారు.

ఈ ర్యాలీ ఎత్తురోడ్డు మీదుగా డిఎంహెచ్‌ఓ కార్యాలయం వరకు కొనసాగింది. క్షయ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి నినాదాలు ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వి.వెంకటరావు, డిసిహెచ్‌ఎస్ డా.ఉషశ్రీ జిల్లా క్షయ నివారణాధికారి డా.జె.రవికుమార్, డిఐఓ డా.కిశోర్‌కుమార్, టిబి కంట్రోల్ మెడికల్ ఆఫీసర్ డా.విజయకుమార్, ప్రేమ సమాజం వ్యవస్థాపకులు బుచ్చిరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమకవియం

### జై హింద్ - జై భారత్

‘హాయ్’... ‘హలో’...‘నమస్తే’... యంటూ...
కన్నుల పండుగగా.. ఐఎఫ్ఆర్ నేత్రోత్సవం
శ్రీ మహా విశాఖ ఆర్కే బీచ్ తీరంలో
సముద్ర కెరటాలకు పోటీగా ఉప్పొంగే జనసాగరం
ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎదురుగా
నౌకాదళ సాహస విన్యాసాలు ఆవిష్కరణం
సముద్రంలో... ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని
సురక్షితంగా సంరక్షించే కమేండోల విన్యాసం
వార్‌షిప్పులు ‘శతృవుల్ని’ ఎదుర్కొనే దేశభక్తి...
జనవాహిని కళ్ళముందు అద్భుతంగా ఆవిష్కారం
రాష్ట్రపతి తన పదవీకాలంలో... ఒక్కసారి;
తన ఆధ్వర్యంలో నడిచే నౌకాదళ సామర్థ్యాన్ని చూసే
సుమనోహర దృశ్యకావ్యం, మార్చింగ్ పాస్ట్, సెల్యూట్‌ల
జైహింద్-జై భారత్ జయహో ‘రాష్ట్రపతిజీ’ వైభవం.

...రచన
మహ్మద్ అబ్దుల్ అజీజ్

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి: అష్టమి ఉ.7.38; నవమి రా.తె.5.13; ఆరుద్ర మ.2.00; రా.వ.1.10ల 2.39.

**ఆదివారం 25-03-2018**

a **మేషం:** స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

b **వృషభం :** రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

c **మిథునం :**వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

d **కర్కాటకం :**స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పి స్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

e **సింహం :** బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శు భకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

f **కన్య :**కోర్టు వ్యవహారాలు పరిష్కరించ బడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గాలన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

g **తుల :** ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం :** స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

i **ధనుస్సు :**నూతన దంపతులు ఒకరికొకరు మరింత చేరువవుతారు. ఓర్పు, పట్టుదలతో శ్రమించినా గానీ అనుకున్న పనులు పూర్తి కావు. ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభకార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు.

j **మకరం :** వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనాన్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి.

k **కుంభం :** ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బందులంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు.

L **మీనం :** బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ఆదాయం రావడం అనుకూలంగా ఉంటుంది. వ్యాపారస్తులకు ఆశించినంత లాభాలు ఉండవు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు అనుకూలం. విద్యార్థులు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధిస్తారు.

# కలియుగ కైలాసం



**నల్లమల కొండల మధ్య..**
**అన్నికాలాలూ పచ్చదనంతో పరవశించే ప్రాంతం...**
**ప్రకృతి మధ్య సహజసిద్ధంగా వెలసిన పుణ్యతీర్థం**
**... ఉమామహేశ్వర క్షేత్రం!**

ఈ వారం డిస్కవరీ తెలంగాణలో...మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటకు 8 కిలోమీటర్లున్న రంగాపూర్ గ్రామం నుంచి దక్షిణ దిశగా నాలుగు కిలో మీటర్లదూరంలోని 500 అడుగుల ఎత్తయిన పర్వత కనుమల మీద నెలకొనుంది ఉమామహేశ్వరక్షేత్రం. నల్లమలలోని ఈ కొండ ఎగువన ఉమామహేశ్వరం, దిగువన భోగమహేశ్వరం ఉన్నాయి. పైకి పోవడానికి మెట్లదారే కాక ఘాట్‌రోడ్డూ ఉంది. ప్రత్యేక బస్సు సదుపాయాలు లేవు కానీ సొంత వాహనాలపై వెళ్లొచ్చు.

**చరిత చిత్రం**

ఈ పర్వత కనుమలు ధనస్సు ఆకారంలో వంపులు తిరిగి చూడముచ్చటగా ఉంటాయి. స్కంధ పురాణంలో వర్ణించిన శ్రీశైల క్షేత్రానికి ఉమామహేశ్వరం ఉత్తర ద్వారం కాగ అలంపూర్ క్షేత్రం పశ్చిమ ద్వారమై, కర్నూలుజిల్లాలోని త్రిపురాంతకం తూర్పు ద్వారంగాను, కడప జిల్లాలోని సిద్ధవట క్షేత్రం దక్షిణ ద్వారంగానూ ప్రసిద్ధిగాంచినవి. ఇక్కడి రుద్రధారలో స్నానంచేసి మహేశ్వరుని దర్శిస్తే మరల జన్మ ఉండదట. అంతేకాదు.. వారికి ముందున్న పది తరాలవారు తరిస్తారు. ఈ క్షేత్రంలో అణువంత బంగారం దానమిచ్చినా భూమినంతటిని దానమిచ్చిన ఫలాన్ని పొందుతారని, ఇక్కడ పట్టెడన్నం పెడితే లెక్కలేనంతమందికి అన్నదానం చేసిన ఫలం వస్తుందని భక్తుల నమ్మకం. ఇక్కడ ఒకరాత్రి నిద్రపోతే కాశీ, ప్రయాగాది పుణ్యక్షేత్రాలలో అనేక లక్షల సంవత్సరాలు నివసించిన ఫలాన్ని పొందుతారట. ఇక్కడ మరణించిన జీవులు అగ్నిలో ఆహుతులవలె ఈశ్వరుడిలో ఐక్యం అవుతాయని విశ్వాసం. ఈ ద్వారాన్ని కుబేరుడు రక్షిస్తూ ఉంటాడని ప్రతీతి. ఇక్కడ ఆయన రాజధాని అయిన చంద్రప్రభా నగరం ఉంది. ఇది సిద్ధులైన మహర్షులకు మాత్రమే కనిపిస్తుందని పురాణవిశేషం. ఈ ఉమామహేశ్వరక్షేత్రం అయిదామడల వెడల్పు, పదామడల పొడవు కలిగి రుద్రధార, విష్ణుధార, బ్రహ్మధార, ఇంద్రధార, దేవ దార అనే పంచతీర్థాలతో అలరారుతుంది. ఇక్కడ చాళుక్యుల శిల్ప రీతిలో కట్టిన ఆలయం ఉంది. ఇది క్రీ.శ 7వ శతాబ్దం నాటిదని శాసనాలు తెల్పుతున్నాయి. పూర్వం అనేక రాజవంశీయులు వేయించిన శిలాశాసనాల ద్వారా ఇది మిక్కిలి పురాతనమైన క్షేత్రంగా అవగతమవుతున్నది. చాళుక్యులు, చోళులు, కాక తీయులు, పద్మనాయకులు, సామంత దండ నాయక మాండ లీకులు, భాండాగారీకులు మొదలైన రాజవంశీయులు దీనికి సంబంధించి అనేక శిలాశాసనాలు వేయించినారు.

**శ్రీశైలఖండంలో...**


శ్రీరాముడు రావణుని చంపిన తర్వాత శ్రీశైల ప్రదక్షిణను ఇక్కడి నుంచే ప్రారంభించాడని పురాణంలో ఉన్నది. ఈ ప్రాంతంలోని కొండదారుల్లో అనేక లింగాలు కనబడుతుంటాయి. పండితారాధ్యుని శిష్యుడు దోనమయ్య ఉమామహేశ్వరంక్షేత్రం ద్వారా శ్రీశైలానికి వెళ్లినట్లు పండితారాధ్య చరిత్ర చెప్తున్నది. కాకతీయులకాలంలో ఈ క్షేత్రం గొప్పగా వెలుగొందినట్లు శాసనాల ద్వారా తెలుస్తున్నది.

చంద్రప్రభానగరాన్ని రాజధానిగా చేసుకొని కుబేరుడు సపరివారంతో ఉమామహేశ్వర క్షేత్రాన్ని రక్షిస్తాడు. శివరాత్రి మహాపర్వదినం నాడు మహేశ్వరుని సేవించేందుకు ఇక్కడికి ముల్లోకాలనుంచి సకలదేవతాగణాలతో దేవకన్యలు వస్తారని, ఈ స్వామిని సేవించేవారికి శివసాయుజ్యం లభిస్తుందని శ్రీశైలఖండం పేర్కొన్నది.

**మహాతీర్థములు**

స్థలపురాణాన్ని బట్టి క్షేత్రంలోని రుద్రధార, విష్ణుధార మొదలైన పంచతీర్థాలతో పాటు ఏకాదశ తీర్థాలున్నట్లు పాల్కురికి సోమ నాథుడు తన పండితారాధ్య చరిత్రలో పేర్కొన్నాడు.

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ఐఎన్‌టిఎస్ఓ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య సంచలనం




విశాఖపట్నం: దేశవ్యాప్తంగా 3వ తరగతి శ్రీనుండి 10వతరగతి విద్యార్థులకు ఇటీవల జరిగిన ఐఎన్‌టిఎస్ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్) 2018 పరీక్ష ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు రికార్డు స్థాయిలో అత్యధిక ర్యాంకులను మరియు గోల్డ్ మెడల్స్‌ను సాధించి చరిత్ర సృష్టించారు. ఇందులో భాగంగా శ్రీ చైతన్యస్కూల్, రామ్‌నగర్ బ్రాంచ్ నందు నిర్వహించిన అభినందన సభలో శ్రీచైతన్యస్కూల్స్, ఉత్తరాంధ్రా ఎజిఎం-ఎం.వి.సురేష్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొత్తంగా వైజాగ్ జోన్ నుండి 6 లాప్‌టాప్‌లు, 7 ట్యాబ్‌లు, 2 సెల్‌ఫోన్‌లతో పాటు దాదాపు 138 స్పెషల్ బహుమతులు, 602 బంగారు, రజిత, కాంస్య పతకాలు సాధించారని ఆయన తెలిపారు.

మరే విద్యాసంస్థకి సాధ్యం కాని ఇంతటి సంచలన ఫలితాలను సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎజిఎమ్ ఎం.వి.సురేష్ అభినందించారు.

ఈ ఫలితాల ద్వారా ఐఎన్‌టిఎస్ఓ చరిత్రలోనే శ్రీచైతన్య విజయపతాకం అత్యున్నత స్థాయిలో ఎగురుతున్నదని, శ్రీచైతన్య స్కూల్ యొక్క ప్రత్యేక అకడమిక్ ప్రోగ్రామ్స్ మరియు అంకిత భావంతో పనిచేసే అధ్యాపకులు వలన మాత్రమే ఈ విజయాలు సాధ్యమయ్యాయని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డా.బిఎస్.రావు తెలిపారు.

# మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

## నర్సీపట్నం వైస్ ఛైర్మన్ సన్యాసిపాత్రుడు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : వేసవి దృష్ట్యా మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ వేసవి సమీపించడంతో మున్సిపాలిటీలో తాగునీటికి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపాలిటీలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి నిరంతరం తాగునీటిని అందిస్తామని ఆయన చెప్పారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందిస్తామన్నారు.

హౌసింగ్ పథకానికి మొదటి స్పందన బాగున్న తర్వాత స్పందన తగ్గిందన్నారు. ఎన్నో వెసులబాటు కల్పించినప్పటికీ ఫలితం లేదన్నారు. స్వచ్ఛభారత్‌కు ఎంపికైన నేపథ్యంలో మున్సిపాలిటీకి మినీ జేసిబి మంజూరైం దన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పన్నుల వసూళ్లు తగ్గాయన్నారు. వరుస పండుగల నేపథ్యంలో ఇది తగ్గడానికి ఒక కారణమన్నారు.

మరిడిమాంబ ఉత్సవాలకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మున్సిపల్‌శాఖ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరుస్తున్న ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు




అచ్యుతాపురం: కళాశాల విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకొనేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రశాంతి విద్యా సంస్థల చైర్మెన్ దర్మిరెడ్డి ప్రసాద్ అభినందనీయుడని ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్ కొనియాడారు. ఇటీవల విశాఖలో ప్రో-కబాడ్డీలో ప్రతిభ కనబర్చిన ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సురేష్‌కు పౌష్ఠికాహారం నిమిత్తం కళాశాల తరపు నుండి రూ॥ 5,000/-లు ఆర్థిక సహాయాన్ని ఎమ్‌పిపి చేతుల మీదుగా శనివారం అందజేసారు.

ఈ సందర్భంగా ఎమ్‌పిపి మాట్లా డుతూ ప్రతీ విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబర్చి గ్రామానికి, దేశానికి పేరు ప్రతిష్ఠలు తేవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఒ రాజాన రమణ, జంగులూరు సర్పంచ్ లాలం నాగేశ్వర్రావు, ఆవసోమవరం ఎమ్‌పిటిసి సిరసపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న

# ఆలయ చైర్మన్, మాజీమంత్రి అశోక్ గజపతిరాజు





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దర్శనార్థం ఆలయ చైర్మన్ కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోకగజపతిరాజు సతీసమేతం గా సింహగిరికి విచ్చేసారు ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కేంద్ర పదవికి రాజీనామా చేయటం జరుగగా తొలిసారిగా సొంత జిల్లా విజయనగరం వెళ్తున్న నేపథ్యంలో శనివారం సింహగిరి కి అప్పన్న దర్శనార్థం విచ్చేయగా ముందుగా ప్రధానపురోహితులు అర్చకస్వాములు దేవస్థానం ఈఓ కె.రామ చంద్రమోహన్ పూర్ణకుంభస్వాగతం పలికి ఆలయంలోకి తోడ్కొని వెళ్లగా అంతరాలయంలో గోత్రనామములుతో ప్రేత్యేక పూజలు జరిపారు.

కప్పస్థంభం ఆలింగనం తరువాత బేడా మండపంలో ఆసీనులు గావించగా అర్చకస్వాములు ఆశీర్వచనం పలకగా దేవస్థానం ఈఓ స్వామి వారి ప్రసాదములు అందజేశారు. దర్శనం అనంతరం భారీ ర్యాలీ భారీ వాహనశ్రేణితో టీడీపీ కార్యకర్తలు అభిమానులు నడుమ ఊరేగింపుగా స్వస్థలం విజయనగరం చేరుకోనున్నారు.

# ఘనంగా ముగిసిన శిక్షణా కార్యక్రమం



సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయవిశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జువైనల్ బాలలపై వున్న చట్టాలు అన్నింటిపైన మూడురోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం శనివారం వర్సిటీలో ఘనంగా ముగించారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా వర్సిటీ పూర్వ ఉప-కులపతి డా.సత్యనారాయణ, ప్రస్తుత గీతం 'లా' అకాడమీ డైరక్టర్ మరియు సత్యారావు, వీరితో పాటు వర్శిటీ ఉప కులపతి ప్రొ.డా.వి.కేశవరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్శిటీ పూర్వ ఉపకులపతి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మూడు రోజుల కార్యక్రమంలో శిక్షణ, నేర్చుకున్న మెలుకువలు బాలలను సక్రమమైన మార్గంలో నడిపించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని జువైనల్ బోర్డు సభ్యులుగా మీ బాధ్యత సమాజంలో చాలా ఉంది. బాలల రక్షణా బాధ్యత మీ అందరిపై ప్రధాన కర్తవ్యంగా ఉండాలి అని ఉద్బోదించారు. అలాగే వి.సత్యారావు మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతోనే బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చగలం. ఇవాల్టి బాలలే రేపటి పౌరులు కనుక వారిని బాగుచేస్తే సమాజం అదే బాగుపడుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపకులపతి డా.వి.కేశవరావు మాట్లాడుతూ బాలల సంరక్షణ కొరకు చేసే ప్రతి పనిలోనూ వర్శిటీ సహాయపడటానికి ముందుంటుందని పేర్కొన్నారు. అలాగే ఈ శిక్షణా కార్యక్రమం రేపటి పిల్లల జీవితాలను ఆదర్శవంతం చేయాలని, అందుకు మెరుగైన సమాజం కొరకు మనం శ్రమ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రార్ డా.దయానందమూర్తి, బాలల లా కేంద్రం సమన్వయకర్తలు విజయలక్ష్మి, అరవింద త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి వేడుకలకు ఏర్పాట్లు

రావికమతం : రావికమతం మండలంలో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రావికమతంలోని గెంజివారి రామాలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా జరిపేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26న సీతారాముల కల్యాణాన్ని జరిపేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలచే తలంబ్రాలు సిద్ధం చేయిస్తున్నారు. ఒక్కో ఇంటి నుంచి పిడికెడుకు తక్కువ లేకుండా సుమారుగా 108 కేజీల తలంబ్రాలుగా పూజలు చేస్తున్నారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు రాములవారి కల్యాణానికి సమర్పించేందుకు వీటిని సిద్ధం చేస్తున్నారు. కల్యాణంలో గ్రామస్థులంతా భాగస్వాములు కావాలని కోరుతూ శ్రీసాయి దత్త లోకేశ్వర స్వామిజీ, రామసేతు, సమరసత సేవా పౌండేషన్ కార్యకర్తలు వీధుల్లో దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

## కైట్స్ పాఠశాలలో

# చిన్నారుల ఫ్యాషన్-షో



అచ్యుతాపురం: చిన్నతనం నుండి విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు ఆట పాటల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి నైపుణ్య కలిగి ఉండాలని శనివారం కైట్స్ విద్యా విహార్ పాఠశాలలో చిన్నారుల ఫ్యాషన్-షో కాంటెస్ట్ ఏర్పాటు చేసారు. ఈ కాంటెస్ట్‌లో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల ఫ్యాషన్-షో చూట్టానికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఆనంద బరితులయ్యారు. ఈ కార్యక్రమానికి కైట్స్ కాలేజ్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల కరెస్పాండెంట్ దర్మిరెడ్డి ప్రసాద్ న్యాయ నిర్ణేతలుగా విచ్చేసారు. అలాగే రెడ్డి అప్పల నాయుడు, కైట్స్ విద్యా విహార్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్, డ్రీమ్స్ నాయుడు బాబు ఉన్నారు.

# పేలుడు పదార్ధాల అక్రమ రవాణాపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడి

- రూ.5లక్షల విలువైన పేలుడు పదార్ధాలు స్వాధీనం
-కేసునమోదు చేసి వల్లంపూడి పోలీసులకు అప్పగింత




వేపాడ : పేలుడు పదార్థాల అక్రమ రవాణాపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం ఉదయం దాడి జరిపారు. ఈ దాడలో సుమారు రూ.5లక్షల విలువైన పేలుడు పదార్ధాలనున స్వాధీనపర్చుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి జిల్లా బొమ్మల రామారం గ్రామం నుంచి రీజెన్సీస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు విశాఖపట్నంలోని కృష్ణాపురం వైష్ణవి ఎంటర్ ప్రైజస్‌కు ఎపి10వి 3788 నెంబరు గల ఎక్స్‌ప్లోజివ్ లారీలో పంపించారు. ఈ లారీలో ఎక్స్‌ప్లోజివ్ జెనెస్టిక్స్ సుమారు 600 బాక్సులలో రవాణా జరుగుతోంది. అయితే వీటిని భువనగిరి నుంచి విశాఖ వరకు మాత్రమే రవానా చేసేందుకు మాత్రమే అనుమతి ఉంది. ఇతర ప్రాంతాలకు ఈ పేలుడు పదార్ధాలను తరలించేందుకు లారీకి రవాణా పత్రాలుగాని, ఎక్స్‌ప్లోజివ్ అనుమతి పత్రాలు గాని లేకుండా తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు మండలంలోని సోంపురం వద్ద మాటువేసి పట్టుకున్నారు. లారీ డ్రైవర్‌ను విచారించగా వైష్ణవి ఎంటర్‌ప్రైజస్ యజమాని సదరు సుకుని సోంపురంలో గల హనుమాన్ ఎంటర్‌ప్రైజస్ గోడౌన్‌లో దింపమని చెప్పడంతో సోంపురం తీసుకువచ్చినట్లు చెప్పారన్నారు. అత్యంత శక్తిమంతమైన పేలుడు పదార్ధాలను ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు భావించి విజిలెన్స్ అధికారులు సదరు సరకును లారీతో స హా స్వాధీనపర్చుకున్నామని చెప్పారు. తదుపరి చర్యల నిమిత్తం వల్లంపూడి పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అధికారులు టి.హరికృష్ణ (ఎస్‌పి), డిప్యూటీ ఎస్‌పి బి.ప్రసాదరావు, సిఐ కె.కృష్ణ, వల్లంపూడి ఎస్‌ఐ ఎస్.కృష్ణమూర్తి, సిబ్బంది, రెవిన్యూ అధికారులు ప్రేమ్‌కుమార్, విఆర్‌ఓలు ఎ.వెంకటరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## టిబిపై అవగాహన సదస్సు

విజయనగరం: తోష్నివాల వాకర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వరల్డ్ టి.బి.డే సందర్భంగా క్షయరోగ నివారణకు చర్యలు..జాగ్రత్తలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ఉచిత హెూమియో వైద్యసేవలు

విశాఖపట్నం : ప్రతీ నెల ఆఖరు ఆదివారం "స్ఫూర్తి" స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలో భాగంగా ఈరోజు పెందుర్తి, సరిపల్లి గ్రామంలో ఉన్న స్ఫూర్తి సేవా సదన్ భవనంలో ఉదయం 9 .30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ శిబిరానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.వి.భాస్కర్ హాజరై రోగులను పరీక్షించి తగు సలహాలిచ్చెదరు. సేవా సంస్థవారు రోగికి కావలసిన మందులను ఉచితంగా అందచేస్తారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సేవాసంస్థ కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ కోరుతున్నారు.

# డీలర్ పోస్టులకు రాత పరీక్షలు



పరీక్షలు రాస్తున్న డీలర్ల అభ్యర్థులు

నర్సీపట్నం : డీలర్ పోస్టులకు శనివారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో రాత పరీక్షలు జరిగాయి. నర్సీపట్నం డివిజన్‌లోని ఖాళీగా ఉన్న 21 డీలర్ పోస్టులకు అర్హత సాధించిన 63 మంది అభ్యర్థులకు జిల్లా పౌర సరఫరాల అధికారి సువార్తవాణి పర్యవేక్షణలో ఈ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పరీక్షలో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూలు నిర్వహించి తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యారావు, తహసీల్దార్లు వి.వి.రమణ, అంబేద్కర్ ఉన్నారు.

# సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు

రోలుగుంట : దిబ్బలపాలెం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ నెల 26న సీతారాముల కల్యాణానికి స్థానిక వైసిపి నాయకులు విస్సారపు కృష్ణ, రామునాయుడు గ్రామస్థులతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే శుక్రవారం శుభ ముహుర్తాన పెళ్లి రాట వేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉత్సవ మూర్తులు కల్యాణం అతి వైభవంగా నిర్వహిస్తామన్నారు. కల్యాణం అనంతరం అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నాతవరం : మాధవనగరం మాజీ సర్పంచ్ నూకరాజు వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ పాఠశాలను జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలపడంలో ఆయన ఎంతో కృషి చేశారని టిడిపి గ్రామ కమిటీ అద్యక్షులు మరిణేశ్వరరావు, దివాణం పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రేగటి మంగ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి ఉత్సవాలకు ఏర్పాట్లు

కొయ్యూరు : కాకరపాడు గ్రామంలో ఆదివారం నుంచి నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వారం రోజుల పాటు నిర్వహించే తీర్థ మహోత్సవం జరిగే ప్రదేశంలో చలువ పందిళ్లు పూర్తికాగా జెయింట్‌వీల్, సర్కస్ తదితర ఏర్పాట్లకు వీలుగా సామగ్రి వచ్చి వాటిని బిగించే చర్యలు తీసుకుంటున్నారు. కొయ్యూరుకు చెందిన దివంగత జలుమూరి అప్పారావు కుటుంబీకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో కాకరపాడుకు పండుగ కళ వచ్చినట్లయింది.

# ఘనంగా అమ్మవారి మారోత్సవం



భీమునిపట్నం : భీమిలి గ్రామ దేవత నూకాలమ్మ మారువారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీమంత్రి ఆర్ ఎస్ డి పి అప్పలనర్సింహరాజు మాట్లాడుతూ ఈ ఏడాది నూకాలమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి నట్టు తెలిపారు. పండగ కు సహకరించిన వారికి మెమెంటోలుఅందజేశారు. అనంతరం రమేష్ అర్కెస్ట్ కార్యక్రమం నిర్విహించారు .ఈ కార్యక్రమం లో,ట్రస్ట్ చైర్మన్ కె.నాగరాజు, భీమిలి ఎస్. ఐ శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మైలపల్లిషణ్ముకరావు, ఉత్సవ కమిటీ అద్యక్షులు వాసుపల్లి కొండబాబు,ప్రధాన కార్యదర్శి కోశాధికారి గిడుతూరి. శ్రీనివాసరావు, పలుకూరి.శ్రీనివాసరావు,అర్గనైజింగ్ సెక్రటరి, గాడు అప్పలనాయుడు (ఆనంద్), కో ఆర్డినేటర్ కాసరపు.పెద్ద ఎల్లాజీ, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు,, అల్లిపిల్లి నరసింగరావు, కె.రమణబాబు, మైలపల్లి. లక్ష్మణరావు, కె,అప్పన్న, అప్పికొండ. అప్పలనాయుడు, భీమిలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొన్నారు.

# టీడీపీ నేతలవి నీచ రాజకీయాలు

అమరావతి: టీడీపీ నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్సీ ఆరోపించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తాము తలుచుకుంటే చంద్రబాబు వెన్నుపోటు గురించి చాలానే మాట్లాడగలమన్నారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యుడు ఎవరైనా పీఎంవోకు వెళ్లొచ్చని తెలిపారు. ఈ విషయాన్ని చంద్రబాబు గమనించాలన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకుందని, ఏపీకి ఏం చేశామె అమిత్ షా సవివరంగా చెప్పారని మాధవ్ గుర్తుచేశారు. తామెప్పుడు రాజకీయ లబ్ధి చూసుకోలేదన్నారు.

# ఫ్లెక్సీ ధ్వంసం.. దళితుల నిరసన

తాళ్లరేవు : సీనియర్ దళిత నాయకుడు, అన్ని వర్గాల ప్రజా నాయకుడు దివంగత నేత కమిడి మాధవస్వామి ఫ్లెక్సీని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంతో పలు గ్రామాలకు చెందిన దళితులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం సుంకరపాలెం ప్రధాన రోడ్డు మార్గంలో కనకాల పేట జంక్షన్‌లో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన కమిడి మాధవస్వామి మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన అభిమానులు కనకాలపేట రోడ్డు మార్గంలో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దీనిని సహించలేని కొందరు దుండగులు శుక్రవారం అర్ధరాత్రి ఫ్లెక్సీని తొలగించి ముక్కలు ముక్కలుగా చేసి రోడ్డు మీద పడవేయటాన్ని దళితులు చూసి ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన ప్రాంతంలో నల్ల జెండా ఎగుర వేసి నిరసన తెలియజేశారు. దీనికి కారకులైన వారిని గుర్తించి చట్టపరంగా శిక్షించాలని కోరుతూ కోరంగి పోలీసు స్టేషన్‌లో దళిత నాయకులు ఫిర్యాదు చేశారు.

ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరంగి ఎస్ఐ సుమంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ కాశి లక్ష్మణస్వామి, చీకట్ల వెంకట రమణ, సత్యనారాయణ, ఆర్. బాబ్జి, వడ్డి ఏడుకొండలు, వందలాదిమంది దళితులు తదితరులు పాల్గొన్నారు.

# నాబల్ టైటిల్‌ను సొంతం చేసుకున్న అపోలో డయాగ్నోస్టిక్స్

విశాఖపట్నం: అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్, అపోలో డయాగ్నోస్టిక్స్ సెంటర్, పాథాలజీ ల్యాబ్ యొక్క విశాఖపట్నం బ్రాంచ్ టెస్టింగ్ క్యాలిబరేషన్ ల్యాబొరేటీస్ పనితీరుకు గాను నేషనల్ అక్రిడియేషన్ బోర్డు నుంచి సర్టిఫికెట్ పొందినట్లు అపోలో హెల్త్‌లైఫ్ స్టైల్ లిమిటెడ్ సిఇఓ నీరజ్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నిత్య అన్నదాన పధకానికి రూ.3లక్షల విరాళము



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పధకానికి కాకినాడకు చెందిన శ్రీ గుళ్ళపల్లి.వెంకట సూర్య శంకర శ్రీకాంత్ గారు ప్రతీ సంవత్సరం మే నెల 19 వ తేదీన లోహితస గోత్రము పేరున నిత్య అన్నదానం జరిపించవలెనని రూ.3లక్షల విరాళమును దేవస్థానం ఏఈవో,పిర్వో తులా.రాముడు కు అందజేశారు.

# జాయింట్ కలక్టర్ శ్రీకేష్ లత్కర్‌కు సత్కారం



విజయనగరం : ప్రజలకు సేవలందించి బదిలీపై వెళుతున్న నేపథ్యంలో జాయింట్ కలక్టర్ శ్రీకేష్ బాలాజీ లత్కర్‌ను తెలుగు భాషా పరిరక్షణ సమితి సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలకు, సంప్రదాయాలకు పుట్టినిల్లు అయిన విజయనగరంలో పనిచేయడం తనకు సంతృప్తినిచ్చిందని అన్నారు. సంక్రాంతి, ఉగాది వంటి సంబరాలు నిర్వహించడంలోనే గాక గురజాడ జయంతోత్సవం వంటి తెలుగుభాష పరిరక్షణకు కృషి చేసినందులకు జాయింట్ కలక్టర్‌కు కృతజ్ఞతలను తెలిపి తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, భారతీయజనతాపార్టీ రాష్ట్ర కార్యవర సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి సత్కరించారు.


# నేడు రత్నగిరి క్షేత్రపాలకులైన శ్రీ సీతారాముల కళ్యాణం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి రత్నగిరి కొండపై క్షేత్రపాలకులుగా విరజిల్లుతున్న శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణం నేడు ఉదయం 11 గంటలకు స్వామి, అమ్మవార్ల దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు దేవస్థానం అధికారులు చేసారు. అయితే ఇక్కడ శ్రీ సీతారాముల కళ్యాణానికి శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారు, అనంత లక్ష్మీ అమ్మవారు పెళ్ళి పెద్దలుగా వ్యవహరిస్తారు.

కావున భక్తులు,గ్రామస్థులు అందరూ విచ్చేసి శ్రీ సీతారాముల కళ్యాణంను తిలకించ వలెనని ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర కోరారు

# ఘనంగా గురు పాదుకాపూజా మహోత్సవం



గాజువాక: పెదగంట్యాడ వికాష్‌నగర్ శ్రీబాల గౌరీ ఫంక్షన్ హాల్‌లో విశాఖ పట్నంనకు చెందిన శ్రీ అచల భోధాఆర్యభీపళ్ళి గడ్డెయార్యకేంద్రం భక్త సమాజం ఆద్వర్యంలో శనివారం 91వ శ్రీ గురు పాదుకాపూజా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5గం. నుంచి సాయంత్రం 5గం.ల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత పతాకావిష్కరణ, అనంతరం గురుపూజా జరిగింది.

ఈ కార్యక్రమానికి గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, గురువులు లక్ష్మణప్రభు, బాలగౌరి ట్రస్ట్ అధ్యక్షులు పి.వి.నాగేశ్వరరావు, న్యాయవాది పి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాపు కార్పోరేషన్‌ద్వారా లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ

**- సి.సి రోడ్డు, పంచాయితీ కార్యాలయానికి శంకుస్థాపనలు- చిత్రాడలో శ్మశాస వాటికకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే వర్మ**



పిఠాపురం : మండలంలోని ఎఫ్.కె.పాలెం గ్రామంలో ఈ.బి.సి. కాలనీలో రూ.5 లక్షల అంచనాలతో కమ్యూనిటీ హాలునకు, కొత్త లేఅవుట్‌నకు రూ.24.80 లక్షల అంచనాలతో సి.సి. రోడ్డునకు మరియు పంచాయితీ కార్యాలయం వద్ద రూ.18 లక్షల అంచనాలతో కమ్యూనిటీహాలు మరియు కళ్యాణ మండపంనకు వెరశి మొత్తం రూ.47.80 లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ శంఖుస్థాపనలు చేసారు. అనంతరం ఇద్దరు స్థానిక లబ్దిదారులకు కాపు కార్పోరేషన్ ద్వారా మంజూరు అయిన ఆటోల రుణాల నిమిత్తం ఆటోలను పంపిణీ చేసారు. అనంతరం చిత్రాడ గ్రామంలో శ్మశాన వాటిక అభివృద్ధి కార్యక్రమానికి శంఖుస్థాపన చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ శ్మశాన వాటికలో అన్ని సదుపాయాలని త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు. మరియు జల్లూరు గ్రామస్తులు విశ్వనాధుల వరహాలమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మంజూరు చేయగా చెక్కును అందించారు. ఈ సందర్భంగా పేదవారు అనారోగ్యం పాలైనప్పుడు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే సదుద్దేశ్యంతో ఎంతోమందికి ఇటువంటి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెఇలయజేసారు. ఈ కార్యక్రమంలో బర్ల అప్పారావు, ముంజవరపు విజయలత, సకుమళ్ళ గంగాధర్, జవ్వాది జోగేశ్వరరావు, కరెడ్ల పద్మరాజు, ఎలుబండి రాజారావు, కుంపట్ల చల్లారావు, సైతన చంద్రశేఖర్, గీసాల దుర్గప్రసాద్, అడ్డగర్ల శివ, మిడతాడ బాబులు, బస్సా నాగసత్తులు, రొంగల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# హోదాపై కథం తొక్కిన పరుచూరి అభిమానులు

## నిరసన... ప్రదర్సన... మానవహారం...




అనకాపల్లి : పట్టణంలో ప్రత్యేక హోదాపై పరుచూరి భాస్కరరావు అభిమానులు కథం తొక్కారు. పెద్దఎత్తున శనివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రదర్సన, మానవహారం చేపట్టారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల నుండి పరుచూరి అభిమానులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం నాయకులు పరుచూరి భాస్కరరావుకు సంఘీభావం ప్రకటించారు. మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం ప్రదర్సన నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. నెహ్రుచౌక్‌లో మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ వినతిపత్రం అందజేసారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయం నందు పరుచూరి భాస్కరరావుకు మద్దతుగా అభిమానులు, సిపిఐ నాయకులు పలు ప్రజా సంఘాల ప్రతినిధులు ఆందోళనలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. వీరిలో వైఎన్ భద్రం, మాజీ ఎంపిపీ రొంగలి శ్రీరాంమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాంజీ, సూదికొండ మాణిక్యాలరావు, కోనా లక్ష్మణ్, వేగి త్రినాధ్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, కార్మిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక హోదా నినాదాలు చేసారు. ఈ సందర్బంగా పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పూర్వ విభజన చట్టంలో ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి, ప్రత్యేక రైల్వేజోన్, కడప ఉక్కుఫ్యాక్టరీ, పరిశ్రమలు స్థాపన పోలవరం, తదితర బాధ్యతలు కేంద్రమే చేపట్టాలని అనే అంశంపై ప్రత్యేక హోదాలో ఆంధ్రప్రదేశ్‌ను విభజించడం జరిగిందని అయితే నాలుగేళ్లు గడిచిన, అమలుకాలేదని చట్టానికి తూట్లు పొడిచే విదంగా బిజేపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటు తెలుగుదేశం ప్రభుత్వం లాలూచి పడి రాష్టానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు అరుణ్ జైట్లీ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ఆదరాబాధరాగా చంద్రబాబునాయుడుని ఆహ్వానించడం, ఇద్దరూ కలిసి రాష్ట్ర ప్రజలను అన్యాయం చేసేవిదంఘా ప్రత్యేక హోదాకంటే ప్రత్యేక ప్యాకేజీ మేలు అని నమ్మబలికి రాష్టానికి అన్యాయం జరిగిందన్నారు. ఏది ఏమైనా ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ప్రజలందరూ సమాఖ్యంగా నడిస్తే రాష్టానికి ఉత్తరాంధ్రాకు జరిగిన అన్యాయాన్ని ఎండగట్టవచ్చునన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం జరిగేవరకు పోరాటం చేయాలన్నారు. రొంగలి శ్రీరాంమూర్తి, మున్సిపల్ చైర్మన్ రాంజీ, సూదికొండమాణిక్యాలు, వైఎన్ భద్రం, తదితరులు రాష్ట్ర విభజనపై, జరిగిన అన్యాయంపై ఎండగట్టారు. ఇప్పటికైనా ప్రత్యేక హోదాకు తలొగ్గాలని, లేకుంటే వచ్చే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. విన్నూతన రీతిలో కళ్లకు నల్లబ్యాడ్జీలు దరించి నిరసన తెలియజేస్తూ నిరాహార దీక్ష చేసారు. విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన, పరుచూరి అభిమానులు అభిమానులు పాల్గొన్నారు.




# చలివేంద్రాల ద్వారా దాహార్తిని తీర్చండి

## పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా

పిఠాపురం : మానవాళికే కాక పశువులకు, పక్షులకు వేసవిలో దాహార్తిని చలివేంద్రాల స్థాపన ద్వారా తీర్చమని విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా అనుగ్రహభాషణ చేసారు.

పిఠాపురంలో స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠము పూర్వ ఆశ్రమం ప్రధాన ద్వారం వద్ద అజీమాజెహరమ్మ సేవా సంస్థ ద్వారా శ్రీమతి రాణి గారి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రమును పీఠాదిపతి డా॥ ఉమర్ ఆలీషా ప్రారంభించారు అతిథులుగా వచ్చిన పిఠాపురం సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ బి.అప్పారావు, రూరల్ ఎస్సై పి.వి.ఆర్.మూర్తి, ట్రాఫిక్ ఎస్సై టేకి రామదాసులకు మజ్జిగను అందచేసారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలో సుమారు 90 చలివేంద్రాలను ప్రారంబించబోతున్నట్లు పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా తెలియచేసారు.

కాకినాడ బోట్‌క్లబ్ వద్ద పక్షులకొరకు, రాజమహేంద్రవరంలో పశువుల కొరకు కూడా చలివేంద్రాలను ప్రారంబిస్తున్నామని అన్నారు. సిఐ బి. అప్పారావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పీఠం మరియు ట్రస్ట్‌ద్వారా నిర్వహించు కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుచున్నవని అభినందించారు.

# బాబాకు వెండి కిరీటం బహూకరణ



రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో వేంచేసియున్న శ్రీ షిర్డి సాయి బాబాకు వెండి కిరీటం బహూకరించారు. రావులపాలెం గ్రామానికి చెందిన గొలుగూరి కనికిరెడ్డి, గంగాభవాని దంపతులు బాబా వార్కి ఒకటిన్నర కేజీల సుమారు 75 వేలు విలువ గల వెండి కిరీటం శనివారం బహూకరించారు. ఆలయ అర్చకులు బాబా మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, వెండికిరీటానికి పాలాభిషేకం చేసి బాబాకు అలంకరించారు. ఈ సందర్భముగా ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి దాతలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కెవి, మల్లిడి కోటేశ్వరరెడ్డి, కర్రి వెంకటరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేటు విద్యాసంస్థలలో క్రీడలకు, పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి

పిఠాపురం : ప్రయివేటు విద్యాసంస్థలలో ఆటస్థలం, సైకిల్ నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలాలు కేటాయించకపోవడంతో విద్యార్థులు పలురకాల ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రతీ ప్రయివేటు విద్యాసంస్థలలో తప్పనిసరిగా పిడి నియామకాలు జరగాలని, స్కూలు పనిచేసే సమయంలోనే కొంత సమయం ఆటలకు ప్రత్యేకంగా కేటాయించడం వలన వారి జ్ఞాపకశక్తి పెరుగుతుందని, అందుకోసం తప్పనిసరిగా విద్యాసంస్థలలో ఆటస్థలం కేటాయించాలని పిఠాపురం నియోజకవర్గ వినియోగదారులు సంక్షేమ సేవా సంఘం డిమాండ్ చేసింది. పెరిగిన విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ అధికారులు ఆయా కళాశాలలకు అర్హత కల్పించేటప్పుడు నియమ నిబంధనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. క్రీడాస్థలం, పార్కింగ్ సదుపాయంలేని విద్యాసంస్థల యొక్క రికగ్నిషన్ ఆర్డర్లను రద్దు చేయాలని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గౌరవఅధ్యక్షుడు పెదపాటి పెదనాయన, ఉపాధ్యాక్షుడు శిరం రామజోగి, మారౌతు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వైఎస్ఆర్‌సిపి నాయకుడు మృతి

అనకాపల్లి : గత 25 రోజులు క్రితం అనకాపల్లి మండంల కొండుపాలెం గ్రామానికి ద్విచక్ర వాహనంపై తన అత్తవారి ఇంటికి వెళ్తూ బర్రెను ఢీకొని రోడ్డు ప్రమాదానికి గురైన తగరంపూడి గ్రామానికి చెందిన యాదగిరి చంటి ఉరఫ్ గంగునాయుడు 25 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ శుక్రవారం రాత్రి కేజి హెచ్‌లో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ కేసును అనకాపల్లి రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తా - ఎమ్మెల్యే అనిత

**-పాయకరావుపేట మండలంలోని 500మంది మహిళలకు ఇళ్ళపట్టాల పంపిణీ**
**-నియోజకవర్గ వ్యాప్తంగా 900మంది లబ్ధిదారులకు ఇళ్ళపట్టాల పంపిణీ**
**-ఎన్టీఆర్ సుజల ప్రవంతిలో భాగంగా పైలట్ ప్రాజెక్ట్ గా రూ.56కోట్లతో పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్ రాయవరం మండలాల్లో ఇంటింటికి మినరల్ వాటర్**
**-జూన్ నెలాఖరుకు పనులు పూర్తి -రూ.2కోట్లతో పాయకరావుపేట మెయిన్ రోడ్డు విస్తరణకు చర్యలు**
**-పాయకరావుపేటలో ప్రభుత్వ ఐటిఐ, ఎపి రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు**
**-అంబేద్కర్ పార్క్ అభివృద్ధికి కోటి రూపాయల నిధులు మంజూరు.**



పాయకరావుపేట :- పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే తన ఆంకాంక్ష అని పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత అన్నారు.ఎమ్మెల్యే అనిత జన్మదినం సందర్భంగా పాయకరావుపేట తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే అనిత చేతులమీదుగా 500మంది పేద మహిళా లబ్ధిదారులకు 100గజాల చొప్పున ఇళ్ళపట్టాల పంపిణీ చేసారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నోఏళ్ళుగా బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు స్వంతంగా ఇల్లు లేక అనేక అవస్థలు పడుతుండటం తాను కళ్ళారా చూసానన్నా రు. వారి వెతలు తీర్చేందుకే ప్రస్తుతం ఇళ్ళ స్థలాలు మంజూ రు చేసామన్నారు. స్థలాలు పొందినవారికి త్వరలోనే ఎన్టీఆర్ గృహకల్ప ద్వారా ఇళ్ళు మంజూరుచేస్తానన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్టీఆర్ సజల శ్రవంతిలో భాగంగా నక్కపల్లి మండలం ఉద్దండపురంలో రూ.56 కోట్లతో పైలట్ ప్రాజెక్ట్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టామని,జూన్ నాటికి పనులు పూర్తిచేస్తామన్నారు. దీనిద్వారా పాయకరావుపేట,నక్కపల్లి, ఎస్ . రాయవరం మండలాల్లోని గ్రామాలకు ఇంటింటికి మినరల్ వాటర్ పంపిణీ చేస్తామన్నారు. అలాగే పాయకరావు పేటకు ప్రభుత్వ ఐటిఐ,బాలికల రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు చేసామన్నారు. పాయకరావుపేట మెయినా రోడ్డు విస్తరణకు రూ.రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యా యన్నారు.అలాగే కోటి రూపాయలతో అంబేద్కర్ పార్క్ అభివృద్ధి చేస్తామ న్నారు. పుట్టిననాటి మనిషి మరణించే వరకూ అన్ని స్టేజుల్లోను లబ్ధిపొందేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తమ టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కొంతమంటి రాష్ట్రాన్ని,తమ పార్టీని నిర్వీర్యం చేయాలని కుయుక్తులు పన్నుతున్నారని ,వీటిని విచక్షణతో తిప్పికొట్టవలసిన బాధ్యత ప్రజలపై వుందన్నారు.విశాఖజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ మాట్లాడుతూ మగవారు పేరుతో పట్టాలు పంపిణి చేస్తే వాటిని దుర్వినియోగం చేసే అవకాశం వుంటుందనే వుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆడపడుచుల పేరుతోనే పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుని మహిళాపక్షపాతిగా వారి మనసుల్లో శాస్వత స్థానాన్ని సంపాదించారన్నా రు.

## ఘనంగా అన్నసమారాధన

విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో శ్రీదేవీ దండుమారమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్నిశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి.పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ ముఖ్య అతిథులుగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాధువులకు, భక్తులకు భోజనాలను వడ్డించారు. అనంతరం, జిల్లా ఎస్పీ పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఇతర పోలీసు అధికారులు అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు. ఇటీవల అమ్మవారి పండుగ మహెూత్సవాలను మూడు రోజులపాటు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహించింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు. పలువురు భక్తులు అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని తమ వంతుగా సహాయ సహకారాలను అందించడంతోపాటు, స్వచ్ఛందంగా సేవలను అందించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ మహెూత్సవ ముగింపు వేడుకల్లో జిల్లా ఎస్పీ పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, డిటిసి డిఎస్పీ సిహెచ్.జి.వి. ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ గురుమూర్తి, ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు, స్పెషల్ బ్రాంచ్ సిఐ జి.రామకృష్ణ, వై.వి. శేషు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, శంకరరావు, రమేష్, ఆర్ఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటరావు, నర్సింగరావు, మురళిధర్, పోలీసు అసోసియేషను అధ్యక్షులు ఎం.వి.ఆర్. సింహాచలం (రామా), ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి సిఎఫ్ఎంఎస్ విధానం అమలు

**కాగిత రహిత పాలనపై డిడిఓలకు అవగాహన అవసరం**
**ఇ-కుబేర్ ద్వారా రాష్ట్రంలో ఆర్థిక లావాదేవీలు**
**సిఎఫ్ఎంఎస్ అమలు విధానంలో డిడిఓలదే పూర్తి బాధ్యత**
**ఇన్ఛార్జి జాయింట్ కలెక్టర్ కె.నాగేశ్వరరావు**

విజయనగరం : రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి సిఎఫ్ఎంఎస్ విధానంలో కాగిత రహిత పాలన ఆర్ధిక లావాదేవీలు నిర్వహించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడానికి డిడిఓలు కీలక ప ఆత్ర వహించాలని ఇన్ఛారిజ్ర జిల్లా జాయింట్ కలెక్టర్ కె.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రాష్ట్ర ఆర్థిక శాఖ, ఎపి సిఎఫ్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సిఎఫ్ఎంఎస్ కాగిత రహిత ఆర్ధిక లావాదేవీలపై విజయనగరం, నెల్లిమర్ల ఉప ఖజానా కార్యాలయాల పరిధిలోని డిడిఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ఛార్జి జె.సి. మాట్లాడుతూ ఇ-కుబేర్ కార్యక్రమం ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహణ వలన పని సులభతరం కావడమే కాకుండా ప్రతి పైసా ఖర్చులో పారదర్శకత ఉంటుందన్నారు. డిడిఓలు ఏ స్థాయిలో ఉన్న సమగ్రంగా అధథ్యయనం చేసి సాంకేతికతను పెంపొందించుకొని ఆర్ధిక లావాదేవీలు జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుండి సిఎఫ్ఎంఎస్ విధానం అన్ని శాఖల కార్యాలయాల్లో అమలులో డిడిఓలదే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందని స్పష్టం చేశారు. ఈ పథకం పైలెట్ ప్రాజెక్టుగా కృష్ణ, గుంటూరు జిల్లాల్లో సమాంతరంగా, పాత విధానం, సిఎఫ్ఎంఎస్ విధానం ఆర్థిక లావాదేవీలు అమలు జరిపి విజయవంతం అయ్యిందన్నారు. జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎ.ధర్మారావు మాట్లాడుతూ సిఎఫ్ఎంఎస్ విధానం అమలు విధానంలో డిడిఓలు పూర్తి అవగాహన కలిగివుండాలన్నారు. జీతభత్యాల బిల్లులు, బడ్జెట్ బిల్లులు తయారీపై మూడు పద్దతులపై సిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా ట్రెజరీకి బిల్లులు సమర్పించవలసి వుంటుందన్నారు. మార్చి, 2018 జీతభత్యాల బిల్లు హెచ్ఆర్ఎం ప్యాకేజీలోనే ట్రెజరీకి సమర్పించవలసి వుంటుందని, ఏప్రిల్1 నుండి సిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా బిల్లులు సమర్పించాలని, ఇ-కుబేర్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు చెల్లింపులు జరుగుతాయన్నారు. ఆన్లైన్లో డిడిఓలు బిల్లులు సమర్పణకు తయారుదారు (సీనియర్ అసిస్టెంటు/జూనియర్ అసిస్టెంట్), తనిఖీదారు (పర్యవేక్షకులు, మేనేజర్), సమర్పించేవారు (డిడిఓ)లను క్రియేట్ చేసికొని, మూడు ద్దతులలో బిల్లులను ట్రెజరీకి సమర్పించవలసి వుంటుందన్నారు. ఏప్రిల్ 1 నుండి సిఎఫ్ఎంఎస్ విధానంలో ఉద్యోగులకు 8 అంకెల ఉద్యోగి గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందన్నారు. ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ విదానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ విధానం అమలు పూర్తి బాధ్యత డిడిఓలదేనన్నారు. ఈ విధానాన్ని జిల్లాలో విజయవంతం చేయడానికి డిడిఓలు కృషి చేయాలని డిడి పిలుపునిచ్చారు. సహాయ ఖజానా అధికారి ఆర్ఎస్ కుమార్ మాట్లాడుతూ పాత విధానంలో బిల్లులు కనిపించకపోవడం, బిల్లులు ఆలస్యంగా చెల్లింపులు జరుపుట తదితర తప్పిదాలు జరిగేవని, సిఎఫ్ఎంఎస్ విధానంలో ఆన్లైన్లో బిల్లులను రెండు గంటల్లోనే చెల్లింపులు జరుగుతాయని, ఆలస్యం జరగదన్నారు. బిల్లులు స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే వీలుకలుగుతుందన్నారు. ఈ విధానంలో ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా జరుగుతాయని, ఇ-కుబేరు విధానం ద్వారా ఆర్థిక చెల్లింపులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతాయన్నారు. డిడిఓలు ఈ విధానంపై పూర్తి అవగాహన కల్పించుకొని కాగిత రహిత ఆర్థిక లావాదేవీలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. సిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా జీతభత్యాలు, బడ్జెట్ బిల్లులు తయారు చేసే విధానంపై సవివరంగా విశదీకరించారు. సిఎఫ్ఎంఎస్ విధానంలో బిల్లులు తయారీ, బడ్జెట్ కంట్రోల్, ఖర్చు చేసే విధానం, చలానా చెల్లింపులపై పవన్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డిడిఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎటిఓ సాల్మన్రాజు, ఎస్టిఓ తవిటిరాజు, నెల్లిమర్ల, విజయనగరం ఉప ఖజనా అధికారులు, జిల్లా ఖజానా శాఖ సిబ్బంది ఆదినారాయణ, సంతోష్, దివ్యభారతి, అన్ని శాఖల డిడిఓలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు తగదు:

### బిజెపి జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ కుసుమంచి

విజయనగరం : భారతీయ జనతా పార్టీ పాలనపై పలు రాజకీయ పార్టీలు నాయకులు అసత్య ఆరోపనలు చేయడం మానుకోవాలని బిజెపి జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు హితవు పలికారు. శనివారం ఆయన స్వగృహంలో పత్రికావిలేకరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కుసుమంచి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంతో స్వచ్ఛమైన పారదర్శకంగా పాలన అందిస్తోందని కేవలం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరుతూ స్వపరిపాలన అందిస్తోందన్నారు. బిజెపి అంటే ధనిక, భూర్జవ రంగాలకు కొమ్ముకాసేవారికి, గిట్టదని ఆయన ఘాటుగా సమాదానమిచ్చారు. మెడపట్టుకొని పార్లమెంట్ హాలు నుంచి బయటకు నెట్టేసిన కాంగ్రెస్ నాయకులు దాని మిత్రవర్గాలవారు ఈరోజు ఊసరవెల్లిలా రంగులు మార్చుకుంటూ బిజెపిని విమర్శస్తున్నంత మాత్రాన ప్రజలకు వరిగేదేమీలేదని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపికే తిరిగి అఖండ విజయం ప్రజలు అందించడానికి ఎదురుచూస్తున్నారని అన్నారు. విపక్షాల కల్లబొల్లి మాటలను ప్రజలు అర్థం చేసుకోగలరని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులను విపక్షాలవాళ్ళ చేస్తున్న ఆరోపణలను అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు సంతోష్, బిజెపి నాయకులు ఇమంది సుదీర్, కాళ్ల సురేష్, పప్పు విశ్వనాథం, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ సి వి నాగార్జునరెడ్డి

సింహాచలం ఆంధ్ర ,ఒరిస్సా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ సింహాద్రి అప్పన్న దర్శనార్థం హైకోర్టు జడ్జి జస్టిస్ సి వి నాగర్జునరెడ్డి గారు శనివారం అప్పన్న ను దర్శించుకున్నారు అర్చక స్వాములు దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించగా అంతరాలయంలో ప్రత్యేక పూజలుచేసి కప్పస్తంభమునకు మొక్కులు మ్రొక్కగా అర్చకస్వాములు అశీర్వచనం అనంతరం ఈ ఓ

తీర్ధప్రసాదములు అందజేసి కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి వారిని కళ్యాణోత్సవంకు ఆహ్వానం పలికారు ఈయన తో పాటుగా స్వామిని డిస్ట్రిక్ట్ జడ్జి జ్యోతిర్మయిగారు దర్శించుకున్నారు.

# చిత్రభాను

## ఓటమి నుంచే గెలుపు



విజయాల కంటే పరాజయాల నుంచే ఎక్కువ పాఠాలు నేర్చుకున్నానని అంటోంది రకుల్ప్రీత్ సింగ్. అపజయాలే తన సక్సెస్కు పునాదులుగా ఉపయోగపడ్డాయని చెబుతున్నది. రకుల్ప్రీత్సింగ్ నటించిన గత చిత్రాలు కొన్ని వైఫల్యాలుగా నిలిచాయి. ఫెయిల్యూర్స్ కారణంగానే తెలుగులో ఆమెకు అవకాశాలు తగ్గినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ పుకార్లను ఖండించింది రకుల్ప్రీత్సింగ్. జీవితంలో ఎత్తుపల్లాలు సహజమని చెబుతున్నది. రకుల్ప్రీత్సింగ్ మాట్లాడుతూ ఫెయిల్యూర్స్ లేకపోతే సక్సెస్ విలువ, అందులో ఉండే ఆనందమేమిటో తెలియదు. కొన్నిసార్లు పరాజయాలు జీవితానికి అవసరమైన విలువైన అనుభవాల్ని అందిస్తాయి. వ ృత్తిని మరింతగా ప్రేమించేలా చేస్తాయి. కష్టపడి పనిచేయడానికి స్ఫూర్తినిస్తాయి. వాటిని నేనెప్పుడు మంచి పాఠాలుగానే భావిస్తాను. అంతేగానీ పరాజయాల్ని తల్చుకొని బాధపడను. గతంలో కథల ఎంపికలో కొన్ని పొరపాట్లు చేశాను. వాటిలో చేసిన తప్పుల్ని ఇకపై పునరావ ృతం కాకుండా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాను అని తెలిపింది. ప్రస్తుతం తమిళంలో సూర్య, కార్తీలతోసినిమాలు చేస్తున్నది రకుల్ప్రీత్సింగ్.

## టెంపర్ రీమేక్లో...



తొలి ప్రేమ విజయంతో లక్కీస్టార్గా మారిపోయింది రాశీఖన్నా. ఆమెలోని నటనాప్రతిభను చాటిచెప్పిన చిత్రమిది. ఈ సినిమా తర్వాత తెలుగు, తమిళ భాషల్లో రాశీఖన్నాకు చక్కటి అవకాశాలు వరిస్తున్నాయి. తాజాగా టెంపర్ తమిళ రీమేక్లో ఆమె కథానాయికగా నటించబోతున్నట్లు తెలిసింది. ఎన్టీఆర్ కథానాయకుడిగా పూరిజగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన టెంపర్ చిత్రం మంచి వసూళ్లను సాధించింది. ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేసేందుకు చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో విశాల్ హీరోగా నటించనున్నారు. ఈ చిత్రానికి ఏ.ఆర్. మురుగదాస్ శిష్యుడు వెంకట్ మోహన్ దర్శకత్వం వహించనున్నారు. కాగా ఈ రీమేక్లో రాశీఖన్నా కథానాయికగా నటించనున్నట్టు తెలిసింది. తెలుగులో కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలో రాశీఖన్నా కనిపించనున్నట్లు సమాచారం. ఇటీవలే ఆమె ఈ రీమేక్లో నటించడానికి అంగీకారం చెప్పినట్లు తెలిసింది. మే లేదా జూన్ నెలలో ఈ సినిమాను సెట్స్పైకి తీసుకొస్తామని చిత్రబ ృందం ప్రకటించింది.

# దేశంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచిన డాక్టర్లకు సన్మానం

- ఏపీ నుంచి 'కళా' అధినేత డా. పైడి వెంకట రమణమూర్తి ఎంపిక
- డాక్టర్లు సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి
- వైద్యరంగంలో అంకిత భావం ప్రధానమైనది

**తమిళనాడు మాజీ గవర్నర్ కె. రోశయ్య**




హైదరాబాద్/ విశాఖపట్నం : సమాజంలో ఉన్నత స్థానాన్ని కలిగి ఉన్న వైద్యులు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియం సెంటల్‌లో సుమన్ ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరంవలే ఈ విలంబి నామ సంవత్సరంలో కూడా దేశంలోనే వైద్య రంగంలో అత్యుత్తమ ప్రతిభ, వైద్య సేవలందించిన తొమ్మిది మంది డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ అవార్డుల ఎంపికలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విశాఖపట్నానికి చెందిన ప్రముఖ వైద్యులు, సంఘ సేవకుడు కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి ఈ అవార్డును దక్కించుకోవడం అభినందనీయదగ్గ విషయం. ఈ కార్యక్రమానికి తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మాడుగుల దైవజ్ఞ నాగఫణి శర్మ ముఖ్య అతిధులుగా హాజరై వారి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కొణిజేటి రోశయ్య మాట్లాడుతూ డాక్టర్లు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. బీద, బిక్కి, ధనిక తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరినీ ఆరోగ్య వంతులుగా చేయడమే సమాజంలో ప్రధాన ధ్యేయంగా వైద్యులు పని చేయాలని సూచించారు. అనంతరం అవార్డు గ్రహీత, కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతూ వైద్య రంగంలో తాము సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి సుమన్ ఆర్ట్స్ థియేటర్ వారు ఈ అవార్డును తనకు ప్రదానం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలనుండి వైద్యం నిమిత్తం ఎంతో మంది మధ్య తరగతి, నిరుపేదలు తమ వద్దకు వస్తుంటారని, వారందరనీ చిరునవ్వుతో అక్కున చేర్చుకుంటూ వారికి మనోధైర్యాన్నిస్తూ లాభాపేక్షలేని వైద్యాన్ని అందించడమే ప్రధాన ధ్యేయంగా కళా ఆసుపత్రి యాజమాన్యం సేవలందిస్తోందని ఆయన తెలియజేశారు. వైద్యంతో పాటు వివిధ రంగాల వారిని ప్రోత్సహించేందుకు తమవంతు సహాయ సహకారాలందిస్తున్నామని డాక్టర్ రమణమూర్తి తెలియజేశారు.

# ఎంతో మానసిక క్షోభకు గురయ్యా

**టీమిండియా పేసర్ మహమ్మద్ షమి**



డెహ్రాడూన్: బీసీసీఐ కాంట్రాక్టు నుంచి తప్పించడంతో తాను ఎంతో మానసిక క్షోభకు గురయ్యానని టీమిండియా పేసర్ మహమ్మద్ షమి చెప్పారు. మ్యాచ్ ఫిక్సింగ్, ఇతర మహిళలతో సంబంధాలు, హత్యాయత్నానికి పాల్పడ్డాడంటూ షమి భార్య హసీన్ జహాన్ సంచనల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అప్పుడు బీసీసీఐ షమికి కాంట్రాక్టులో స్థానం కల్పించలేదు. అనంతరం బీసీసీఐ అవినీతి నిరోధక విభాగాధికారులకు మ్యాచ్ ఫిక్సింగ్‌పై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు నిర్వహించి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని సూచించారు.

అనంతరం దర్యాప్తులో షమి ఎలాంటి మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడలేదని తేలడంతో బీసీసీఐ బి గ్రేడ్ కాంట్రాక్టులో చోటు కల్పించినట్లు స్పష్టం చేశారు. దీంతో ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆడేందుకు మార్గం సుగమమైంది. వేలంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్ షమిని రూ.3కోట్లకు దక్కించుకున్న సంగతి తెలిసిందే. మ్యాచ్ ఫిక్సింగ్ పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల్లో నిజం లేకపోవడం, బీసీసీఐ కాంట్రాక్టు దక్కడం, ఐపీఎల్‌లో ఆడటంపై షమి తాజాగా సంతోషం వ్యక్తం చేశాడు. ఇది పూర్తిగా కుటుంబానికి సంబంధించిన సమస్య. నాకు వ్యతిరేకంగా వచ్చిన వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు. గత 10-15 రోజులుగా ఎంతో మానసిక క్షోభకు గురయ్యా. ఈ రోజులన్ని ఎంతో కఠినంగా గడిచాయి. వీలైనంత త్వరగా వీటన్నింటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్ని స్తున్నా అని తెలిపాడు షమి.

## చరిత్రాత్మక మ్యాచ్‌కి

# విరాట్ కోహ్లీ దూరం!

బెంగళూరు: టీం ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ త్వరలో భారత జట్టు ఆడనున్న ఓ చరిత్రాత్మక మ్యాచ్‌కి దూరం కానున్నాడు. సౌతాఫ్రికా సిరీస్ తర్వాత భారత్-శ్రీలంక-బంగ్లాదేశ్ మధ్య జరిగిన నిదహాస్ ట్రోఫీ నుంచి విరాట్ విరామం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే నెల నుంచి ప్రారంభంకానున్న ఐపీఎల్‌లో విరాట్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కానీ ఆ తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఒకేఒక టెస్ట్‌కు మాత్రం విరాట్ దూరం కానున్నాడు. ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ చరిత్రలో ఇది ఆ జట్టుకు తొలి టెస్ట్ మ్యాచ్. ఈ మ్యాచ్ తర్వాత భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇది దృష్టిలో పెట్టుకొని విరాట్‌కు ఈ టెస్ట్ నుంచి బీసీసీఐ విశ్రాంతి కల్పించింది.

ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్‌లు, మూడు వన్డేలు, మూడు టీ-20లు ఆడనుంది. అయితే ఈ సిరీస్‌కి ముందు కోహ్లీ సుర్రే తరఫున క్రికెట్ ఆడేందుకు ఒప్పందం చేసుకున్నాడు. తన ప్రతిభను మరింత మెరుగు చేసుకునేందుకే కోహ్లీ ఆ జట్టు తరఫున ఆడనున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్ ఆగస్టు ఒకటిన ప్రారంభంకానుంది. దీంతో జూన్ 14న బెంగళూరులో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌ని కోహ్లీ మిస్ కానున్నాడు. మరోవైపు చతేశ్వర్ పుజారా యాక్‌షైర్‌తో చేసుకున్న ఒప్పందం పొడిగించుకునేందుకు భావిస్తున్నాడు. దీంతో సుర్రే, యాక్‌షైర్ మధ్య జరిగే మ్యాచుల్లో కోహ్లీ, పూజారా ప్రత్యర్థులుగా తలపడనున్నారు. అయితే అఫ్ఘానిస్థాన్‌తో జరిగే టెస్ట్‌లో కెప్టెన్సీ బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.

## క్షయ వ్యాధి నిర్మూలనకు

# ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- మైక్రోస్కోప్ సెంటర్‌లలో ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు
- 4% నుండి 2% వ్యాధి తగ్గించినందుకు సిబ్బంది కృషి శ్లాఘనీయం
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్




విశాఖపట్నంః క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జిల్లాలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న పై స్థాయి, క్షేత్రస్థాయి సిబ్బంది వరకు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో 64 గుర్తింపు పొందిన మైక్రోస్కోప్ సెంటర్‌లలో ఉచితంగా క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని, పరీక్షలో క్షయ వ్యాధి ఉందని నిర్ధారణ అయితే ఉచితంగా చికిత్స నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు. క్షయ. వ్యాధి మరణ రేటు జిల్లాలో 4 శాతం నుంచి 2 శాతానికి వచ్చిందని చెప్పారు. దీనిని సున్న శాతానికి తీసుకువచ్చే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. క్షయవ్యాధిగ్రస్తుడు పౌష్టికాహారం తీసుకోవడానికి ప్రభుత్వం ఒక్కో వ్యాధిగ్రస్తుడికి గుర్తించిన ఆశా కార్యకర్తలకు పారితోషికంగా 500 రూపాయలు ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. క్షయ వ్యాధి నివారణలో స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలని ఆయన సూచించారు.

జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ డాక్టర్ శిరి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం లాంటి వ్యాధి లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ ఏడాది క్షయ నివారణలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మెమెంటో బహుమతులు అందజేశారు. అలాగే వివిధ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టర్ బహుమతులు అందించారు. జిల్లా క్షయ నివారణ శాఖలో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బందికి మంజూరైన ట్యాబ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. అలాగే క్షయ వ్యాధి నివారతకు సంబం ధించిన కరపత్రాలను ఆయన ప్రారంభించారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీ జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని టి.బి. యూనిట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు, సమావేశాలు జరిగాయని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎన్. వసుంధర తెలియజేశారు. దేశంలోనే అత్యాధునిక పరీక్షలు గల ఐఆర్ఎల్ ల్యాబ్ విశాఖపట్నంలో ఉందని ఆమె తెలిపారు. అలాగే జిల్లాలో రెండు గంటలలోపు పరీక్ష నిర్ధారత జరిపి ఫలితం తెలియజేసే సిబినాట్ కేంద్రాలు నాలుగు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఆర్. రమేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి దినోత్సవాలు సందర్భంగా ఈ నెల 31వ తేది వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌హెచ్ఎం అధికారిణి డాక్టర్ దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ జీవన్రాణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహక అధికారి జయ ప్రకాష్, జిల్లా క్షయ నివారణ కేంద్రం సీనియర్ వైద్యాధికారి ఆర్‌విఎస్ కుమార్ పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో ప్రతీ ఒక్కరికీ

# ఉచితవైద్యమే ప్రధాన ధ్యేయం

**వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి**

**గీతం చైర్మన్, ఎమ్మెల్సీ డా॥ యం.వి.వి.యస్ మూర్తి**




విశాఖ సిటీ : ఎమ్‌పిఎమ్ మరియు ఎన్‌టిఆర్ వైద్య సేవా సమితి ట్రస్ట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న గీతం అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖ 25వ వార్డు లక్ష్మీటాకీస్ ప్రాంతంలోని స్థానిక సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన దంత, సాధారణ, కంటి మరియు స్త్రీ వైద్యసేవలను డా॥ యం.వి.వి.యస్ మూర్తి దగ్గరుండి పర్యవేక్షించి ప్రతీ ఒక్కరూ ఈవైద్య సేవలను ఉపయోగించు కోవాలని తెలియ జేశారు. ప్రతీ ఒక్కరు శారీరకంగా, మానసికంగా కూడా ఆరోగ్యంగా వున్నప్పుడే వ్యక్తిగత అభివృద్ధి సాధ్యపడుతుంది ప్రతీ ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవితం పొంది అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజంగా దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. ఈశిబిరంలో గీతం దంతవైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి నుండి 30 మంది వైద్య నిపుణులు పాల్గొని దాదాపు 700 మందికి వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, స్థానిక నాయకులు, అత్తిలి శంకరావు, ఆళ్ళ శ్రీనివాస్, పి.వి. రామారెడ్డి, పడాల దెయిరెడ్డి, కాళ్ళ సింహాచలం, మేడిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్‌పిఎమ్ మరియు ఎన్‌టిఆర్ వైద్య సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు క్షయ వ్యాధి నివారణ గురించి వివరిస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఎంవివిఎస్ మూర్తి

# ప్రత్యేకహోదా తప్ప ఏదీ వినే స్థితిలో లేరు!

**అమిత్‌షా లేఖ, సీఎం ప్రసంగంపై పవన్ కామెంట్**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భాజపా అధ్యక్షుడు అమిత్ షా లేఖ రాయడం, దానికి ప్రతిగా ఈరోజు శాసనసభలో సీఎం ప్రసంగం చూస్తుంటే ఎప్పటికీ ప్రత్యేక హోదా రాదని ప్రజలకు అర్థమైపోయిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రత్యేక హోదాను సాధించే స్థితిలో తెదేపా ఏమాత్రం లేదన్న విషయం ప్రజలకు అవగతమైందన్నారు. వేలాది కోట్లు ఇచ్చినా ఖర్చు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అమిత్‌షా అంటున్నారని, ఎప్పటిలాగే రాష్ట్రానికి భాజపా అన్యాయం చేసిందని సీఎం మరోసారి చెబుతున్నారని పవన్ అన్నారు. ఖర్చులపై అధికారుల కమిటీ వేసి ప్రజలకు లెక్కలు తెలియజేయవచ్చు కదా! అని సూచించారు. ప్రత్యేక హోదా తప్ప మిగతా విషయాలు వినే స్థితిలో ప్రజలు లేరనే విషయాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై త్వరలోనే వామపక్షాలతో చర్చలు జరుపుతామని పవన్ పేర్కొన్నారు. ప్రజల అభీష్టాన్ని నెరవేర్చేందుకు ఎలా ముందుకెళ్లాలో నిర్ణయిస్తామని తెలిపారు. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ్ సహా పలువురు సీనియర్ నాయకులు, మేధావులతో సమాలోచనలు జరుపుతామన్నారు.

ఈ రోజు భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రాసిన తొమ్మిది పేజీల లేఖపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన విషయం తెలిసిందే.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com